బలగం TV
BALAGAM
నిజమే మా బలం..ప్రజలే మా బలగం
BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com
హైదరాబాద్ బుధవారం, 22 ఏప్రిల్-2026 | balagamtv100@gmail.com | పేజీలు-8

## సమ్మె ఆలోచన విరమించుకోండి



## ఔను .. లాయర్లతో మాట్లాడడానికే ఢిల్లీ వెళ్లా



- కెసిఆర్ స్థాయి ఏంటో ప్రజలకు తెలుసు
- హుందాగా మాట్లాడడం నేర్చుకుంటే మంచిది
- కావాలనే కెసిఆర్ సభరోజు సభ పెట్టారు
- కురచ బుద్ది చాటుకున్న రేవంత్ రెడ్డి
- మాజీ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్,ఏప్రిల్21 :** బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ సూచన మేరకే ఢిల్లీ వెళ్లి లాయర్లను కలిసినట్లు మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సీఎం పెట్టే అక్రమ కేసులను ఎదుర్కొనేందుకే అక్కడి లాయర్లతో మాట్లాడినట్లు చెప్పారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. కాళేశ్వరం కేసులపై సీనియర్ లాయర్లతో చర్చించేందుకు వెళ్లినట్లు చెప్పారు. ఓటుకు నోటు కేసు కూడా రేపు సుప్రీంకోర్టులో మిగతా 3లో..

## ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- ప్రైవేట్ పరం చేసే యత్నాలను అడ్డుకుంటాం
- ప్రజలు సమస్యల్లో ఉంటే సభలతో కాలయాపనా
- 25న రాజకీయ శక్తిగా ముందుకు రాబోతున్నాం
- జాగృతి అధ్యక్షురాలు కవిత వెల్లడి



**హైదరాబాద్, ఏప్రిల్ 22:** ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జాగృతి అధ్యక్షురాలు కవిత మిగతా 3లో..

## భూ వివాదాల పరిష్కారంలో తెలంగాణకు కొత్త దిశ

- కూసుమంచిలో సర్వే మ్యాప్‌తో తొలి రిజిస్ట్రేషన్
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి



**ఖమ్మం,ఏప్రిల్21:** భూ వివాదాల పరిష్కారంలో తెలంగాణకు కొత్త దిశ సాకారమైందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లాలోని కూసుమంచిలో సర్వే మ్యాప్‌తో తొలి రిజిస్ట్రేషన్ జరిగిందని పేర్కొన్నారు. భూభారతి పోర్టల్‌తో భూమి హక్కులకు శాశ్వత భరోసా కల్పించామని చెప్పుకొచ్చారు. ప్రతి భూమికి ప్రత్యేక భూధార్ నంబర్ కేటాయించామని వెల్లడించారు. రిజిస్ట్రేషన్‌కు సర్వే మ్యాప్ తప్పనిసరి చేస్తూ కొత్త నిబంధన ఉంటుందని స్పష్టం చేశారు. ఈరోజు (మంగళవారం) ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. భూభారతి పోర్టల్ రైతులకు భద్రత, మిగతా 3లో..

## ఖర్గేవి దిగజారుడు వ్యాఖ్యలు



- బాధ్యతాయుతమైన వ్యక్తి ఇలాంటి మాటలా
- మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మిగతా 3లో..

## తమిళనాడు ప్రచారంలో ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు

- మోడీని టెర్రరిస్ట్ అంటూ ఎత్తిపొడుపు
- ఖర్గే వ్యాఖ్యలపై మండిపడ్డ బిజెపి నేతలు
- అలా అనలేని మళ్లీ వివరణ ఇచ్చిన ఖర్గే





**చెన్నై,ఏప్రిల్ 21 :** కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వివాదంలో చిక్కుకున్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్ని కల ప్రచారంలో భాగంగా మంగళవారం చెన్నైలో మా ట్లాడుతూ.. ప్రధాని మోదీని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. దాంతో ఆయన క్షమాపణలు చెప్పాలంటూ భాజపా డిమాండ్ చేసింది అన్నాడీ ఎంకే-భాజపా పొత్తును ప్రశ్నించిన ఖర్గే.. ఆ పార్టీ మోదీతో ఎలా చేతులు కలిపిందన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రిని 'టెర్రరిస్టు'గా అభివర్ణించారు. ఆయ నకు సమానత్వం, న్యాయంపై నమ్మకం లేవ న్నారు. అలాంటి వాళ్లతో అన్నాడీఎంకే కలవడమంటే ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచడమే నని మిగతా 3లో..

## తెలంగాణలో పెట్టుబడులకు అవకాశం



- నార్వే బృందందతో మంత్రి శ్రీధర బాబు

**హైదరాబాద్,ఏప్రిల్ 21 :** తెలంగాణలో పెట్టుబడుల కోసం నార్వే కంపెనీలకు మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం పలికారు. లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్ రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని మంత్రి వివరించారు. మంత్రి శ్రీధర్ బాబుతో నార్వే ప్రతినిధులు ఈరోజు మంగళవారం సచివాలయంలో భేటీ అయ్యారు. మే ఎలిన్ స్టెనర్ నేతృత్వంలో హై లెవల్ డెలిగేషన్ సమావేశం జరిగింది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై మంత్రితో వారు చర్చించారు. 'తెలంగాణ-నార్వే' ద్వైపాక్షిక సహకారంపై కీలక చర్చలు జరిగాయి. పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్రంలో అనుకూల విధానాలు ఉన్నాయని తెలిపారు. క్లీన్ ఎనర్జీ, గ్రీన్ మాన్యుఫ్యాక్చరింగ్, ఎలక్ట్రిక్ మొబిలిటీ రంగాల్లో భాగస్వామ్య అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. ఏఐ, ÷-లకైమేట్ టెక్, మిగతా 3లో..

## 27న బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం



- తెలంగాణ భవన్‌లోనే సమావేశాలు
- తాజా రాజకీయ పరిణామాలపై చర్చించే ఛాన్స్ మిగతా 3లో..

## తమిళనాడు ఘటన తరహాలో కేరళలో ఘటన

- బాణాసంచా తయారీ కేంద్రంలో పేలుడు
- ఆరుగురు మృతి..40 మందికి గాయాలు



**తిరువనంతపురం,ఏప్రిల్ 21 :** తమిళనాడు విరుదునగర్‌లోని బాణసంచాలో సోమవారం జరిగిన అగ్ని ప్రమాద ఘటన మరువక ముందే.. కేరళలో మరో విషాదం నెలకొంది. త్రిస్సూర్‌లోని ఓ బాణసంచా ఉత్పత్తి మంగళవారం భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఆరుగురు మృతిచెందారు. మరో 40 మంది గాయపడ్డారు. క్షతగా త్రుల ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. వీరిలో 8 మంది మిగతా 3లో..

## ఎంపిటిసి, జడ్పిటిసిలకు సిద్దం కండి

- కాంగ్రెస్ కార్యకర్తలకు దామోదర సూచన

**సంగారెడ్డి,ఏప్రిల్ 21 :** ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని పార్టీ నేతలకు మంత్రి దామోదర రాజనర్సింహ పిలుపునిచ్చారు. సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశానికి మంత్రి దామోదర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నాయకుల్లో వర్గపోరు ఉంటే పార్టీకి నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పదవిని అనుభవించాలని మంత్రి అన్నారు. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గాల పునర్విభజన ఉన్నా లేకున్నా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని మంత్రి తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బలమని.. కార్యకర్తలే ధైర్యం, స్థైర్యమని స్పష్టం చేశారు. ప్రస్తుత రాజకీయాల్లో సిద్ధాంతాలు, విశ్వాసం తక్కువని... అవకాశవాదం ఎక్కువన్నారు. ఎప్పుడూ శత్రువుని తక్కువ అంచనా వేయకూడదని సూచించారు. 70 వేల ఉద్యోగాలను మిగతా 3లో..

## అబద్దాలు చెప్పడంలో కెసిఆర్ దిట్ట

- మోటర్లకు మీటర్లపై మండిపడ్డ ఎంపి అర్వింద్



**హైదరాబాద్, ఏప్రిల్ 22:** వ్యవసాయ మోటర్లకు కరెంట్ మీటర్లు పెట్టాలని కేంద్రం ఎక్కడా చెప్పలేదని భాజపా ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. సోమవారం జగిత్యాల సభలో కేసీఆర్ చెప్పినవన్నీ కేంద్రం నిధులతో చేసినవేనని చెప్పారు. కేసీఆర్.. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ బకాయిల చెల్లింపులు చేయలేదు. భూముల ధరలు దేశవ్యాప్తంగా పెరిగాయని భాజపా ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. 72 ఏళ్ల వయసులోనూ కేసీఆర్ పచ్చి అబద్దాలు మాట్లాడారని విమర్శించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన హయాంలోనే సివిల్ సప్లయ్‌లో అక్రమాలు ప్రారంభమయ్యాయి. మిగతా 3లో..

## మహిళా బిల్లు వీగడానికి కాంగ్రెస్ కారణం

- రాహుల్ తీరుపై మండిపడ్డ ఎంపి అరుణ



**మహబూబ్‌నగర్,ఏప్రిల్ 21 :** లోక్‌సభలో ఇటీవలే మహిళల రిజర్వేషన్ బిల్లు వీగిపోవడానికి కాంగ్రెస్ ప్రధాన ముద్దాయి అని మాజీ మంత్రి, బీజేపీ ఎంపీ డీకే అరుణ అన్నారు. విపక్షాలతో కలసి మహిళా బిల్లును అడ్డుకుని సాధిం చేదేంటని అన్నారు. బిల్లు వీగిపోవడంతో అధికార ఎన్డీయే పార్టీలు.. ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నాయి. ప్రతిపక్ష పార్టీలకు మహిళలు అంటే చిన్నచూపని, చట్టసభల్లోకి మహిళలు రావడం అంటే ఇష్టం లేదంటూ ఎన్డీయే పార్టీల నేతలు ఆరోపిస్తున్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇవ్వ కుండా విపక్షాలు కుట్రపూరితంగా అడ్డుకున్నాయని ఎంపీ డీకే అరుణ తెలిపారు. దేశాన్ని ఉత్తర, దక్షిణ భారతదేశం పేరుతో విడగొట్టే చర్యలకు పూనుకుంటున్నాయని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ పార్లమెంటులో హుందాగా వ్యవహరించలేదని, మహిళా రిజర్వేషన్ వల్ల మిగతా 3లో..

## ఐఏఎస్ రజత్ అవినీతిపై విచారణ

- కేంద్రానికి ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 21 :** తెలంగాణ ఐఏఎస్ అధికారి రజత్ కుమార్‌పై వచ్చిన అవినీతి ఆరోపణలకు సంబంధించి ఢిల్లీ హైకోర్టులో కీలక విచారణ జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఐఏఎస్ అధికారిపై వచ్చిన ఫిర్యాదును మూడు నెలల్లోగా తేల్చాలని కేంద్రాన్ని ఆదేశించింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ కాంట్రాక్టర్ల నిధులతో ఐఏఎస్ అధికారి తన కుమార్తె వివాహం నిర్వహించారని, అది నిబంధనలకు విరుద్ధమని పేర్కొంటూ కోర్టులో పిటిషన్ దాఖలైంది. ÷వ్ స్టార్ హోటల్‌లో జరిగిన ఈ వివాహ వేడుకలకు సంబంధించిన ఖర్చులను కాంట్రాక్టర్లే భరించారని పిటిషనర్ ఆరోపించారు. నాలుగేళ్లుగా కేసు విచారణలో ఎలాంటి పురోగతి లేకపోవడంపై ఢిల్లీ హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఈ ఫిర్యాదుపై తార్కిక ముగింపు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అధికారం కేంద్ర ప్రభుత్వం చేతుల్లోనే ఉందన్న ఢిల్లీ హైకోర్టు.. ఈ ఫిర్యాదుపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేసింది.

## మరో సకలజనుల సమ్మెలా ఆర్టీసీ సమ్మె

- ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం ప్రక్రియ ఏదీ
- ఆర్టీసీ జేఏసీ ఛైర్మన్ వెంకన్న వెల్లడి



**హైదరాబాద్, ఏప్రిల్ 22:** తాము తలపెట్టిన సమ్మెకు అన్ని ఆర్టీసీ సంఘాలు, ప్రజా సంఘాలు మద్దతు ప్రకటించాయని ఆర్టీసీ జేఏసీ ఛైర్మన్ వెంకన్న తెలిపారు. సమ్మె నోటీసు ఇచ్చి 41 రోజులవు ౖ.. ఇప్పటికీ ప్రభుత్వం, యాజమాన్యం చర్చలు జరపకపోవడం విచారకరమన్నారు. ఈ నెల 22 నుంచి తలపెట్టిన సమ్మెపై ఆర్టీసీ జేఏసీ నేతలు మీడియాతో మాట్లాడారు. సమ్మె కొనసాగుతుందని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా సమ్మెపై జోక్యం చేసుకోవాలి. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీన పక్రియ ఇప్పటికీ మొదలుపెట్టలేదు. కాలయాపన కోసమే విలీన కమిటీ వేశారు. నష్టాల్లో ఉన్న మెట్రోను ప్రభుత్వపరం చేయాలని చూస్తున్నారు. ఆర్టీసీని మాత్రం ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఆర్థిక పరిస్థితి బాగాలేకపోతే.. మూసీ అభివృద్ధి ఎలా చేస్తున్నారు.. ఎలక్ట్రికల్ బస్సులతో ఆర్టీసీ ఆస్తులను ప్రైవేట్ పరం చేయాలనే ఆలోచన చేస్తున్నారు. ఆర్టీసీని హైదరాబాద్‌లో లేకుండా చేయాలని ప్రయత్నిస్తున్నారు. ఆర్టీసీ భూములను ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేయాలని చూస్తున్నారు. ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ సిబ్బంది కూడా సమ్మెలో పాల్గొనాలి. ఆర్టీసీ సమ్మె.. మరో సకల జనుల సమ్మెగా మారబోతోందని జేఏసీ ఛైర్మన్ వెంకన్న హెచ్చరించారు. సమ్మె ప్రారంభం అవుతున్నా.. ఇప్పటి వరకు ఆర్టీసీ అధికారులు, ప్రభుత్వం మమ్మల్ని చర్చలకు పిలవలేదని.. సమ్మె నివారణ కోసం కనీస చర్యలు తీసుకోవటం లేదన్నారు. ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగులను విలీనం చేయాలని అడుగుతున్న పట్టించుకోలేదని.. అధికారంలోని కాంగ్రెస్ పార్టీ.. తన మేనిఫెస్టో లో ఈ అంశాన్ని పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. తప్పని పరిస్థితుల్లోనే సమ్మె చేస్తున్నామన్నారు. ఇవి బస్సులు తీసుకొస్తున్న ప్రభుత్వం.. హైదరాబాద్ డిపోల్లో ఉన్న ఉద్యోగులను జిల్లాలకు పంపే ప్రయత్నం చేస్తుందని.. మిగతా 3లో..

# తెలంగాణకు పదేళ్లలో కేంద్రం రూ.12 లక్షల కోట్లు

- బీజేపీ చీఫ్ ఎన్. రాంచందర్ రావు వెల్లడి



హైదరాబాద్, ఏప్రిల్ 22:
తెలంగాణకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం భారీగా నిధులు ఇచ్చిందని రాష్ట్ర బీజేపీ చీఫ్ ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధికి అవసరమైన మేరకు చేయూతను ఇస్తోందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్లలో తెలంగాణకు కేంద్రం రూ.12 లక్షల కోట్లు ఇచ్చిందన్నారు. అలాగే గత రెండేళ్లలో రూ. లక్షయాభై వేల కోట్లు రాష్ట్రానికి ఇచ్చిందని ఆయన వివరించారు. దీనిపై తాను చర్చకు సిద్ధమని ప్రకటించారు. అందుకు మీరు సిద్ధమా అంటూ.. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు సవాల్ విసిరారు. ఈ అంశంపై మీరు ఇద్దరు ఎక్కడికి వచ్చినా తాను చర్చకు సిద్ధమన్నారు. ఈ సవాల్‌ను స్వీకరించి చెబితే తాను సైతం చర్చకు సిద్ధమని కుండబద్ధలు కొడతానన్నారు. దేశ రాజధాని ఢిల్లీకి వచ్చి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తమ వద్ద రాయబారాలు నడపడం లేదని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లి.. ఆ పార్టీ నేతల వద్ద మోకరిల్లుతున్నారని వ్యంగ్యంగా అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ మొత్తం సీబీఐకి ఇవ్వమంటే.. నాణ్యత లేని బ్యారేజీలను మాత్రమే సీబీఐకి అప్పగించారంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరిని ఈ సందర్భంగా ఎండగట్టారు. దీనిని కాళేశ్వరం మొత్తం మీద సీబీఐ విచారణ అంటే ఎలా? అంటూ ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మోటార్లకు మీటర్లు కాదు.. గత పదేళ్లలో టీఆర్ఎస్, రెండేళ్లలో కాంగ్రెస్ అక్రమ మీటర్లు వేసి రూ. లక్షల కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ఎదుగుదలను అడ్డుకునేందుకే సీఎం రేవంత్ రెడ్డి, కేసీఆర్‌లు సమావేశాలు పెట్టినట్లుగా ఉందని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు పేర్కొన్నారు.

# ఖర్గేవి దిగజారుడు వ్యాఖ్యలు

- బాధ్యతాయుతమైన వ్యక్తి ఇలాంటి మాటలా
- మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్,ఏప్రిల్21: ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఉగ్రవాది అని సంబోధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపేర్కొన్నారు. ఓ జాతీయ పార్టీ అధ్యక్షుడిగా, సుదీర్ఘ రాజకీయ అనుభవం గల నాయకుడిగా ఖర్గేకు పేరు ఉందని ప్రస్తావించారు. బాధ్యాతాయుతమైన ప్రధానమంత్రి పదవిలో ఉన్న వ్యక్తిపై.. ఇలాంటి దిగజారుడు వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని తెలిపారు. ఖర్గే.. మోదీపై పదే పదే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుండటం.. ఆ పార్టీలో నెలకొన్న నైరాశ్యాన్ని బట్టబయలు చేస్తోందని విమర్శించారు. ఉగ్రవాదాన్ని అణచివేయడంలో అహోరాత్రులు శ్రమిస్తున్న మోదీని ఉగ్రవాదిగా సంబోధించే ముందు.. ఉగ్రవాదులతో కాంగ్రెస్ నాయకులు చెట్టాపట్టాలేసుకుని తిరిగిన విషయాన్ని మల్లికార్జున్ ఖర్గే గుర్తుపెట్టుకుంటే బాగుండేదని ఎద్దేవా చేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో.. కశ్మీర్ వేర్పాటువాద ఉగ్రవాది యాసిన్ మాలిక్‌తో చర్చలు జరిపిన విషయం ఖర్గేకు గుర్తులేదా..? అని ప్రశ్నించారు. ప్రధానిని ఉద్దేశించి మాట్లాడుతున్నప్పుడు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ప్రజలు మిమ్మల్ని క్షమించరని హెచ్చరించారు. రాజకీయాల్లో మరీముఖ్యంగా ఎన్నికల ప్రచారంలో విమర్శలు, ఆరోపణలు, ప్రత్యారోపణలు సహజమని.. కానీ ఈ ప్రయత్నంలో వ్యక్తిగత దూషణలకు చోటులేదని చెప్పుకొచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలోనూ కావాల్సినంత విషం కక్కారని ఆగ్రహించారు. ఎన్నికల ప్రచారంలో మహిళలు తమను ద్వేషిస్తున్నారని తెలిసి ఆవేదనతో, ఆక్రోషంతో ప్రధానమంత్రి మీద ఇలాంటి విమర్శలు చేయడం సరికాదని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# 27న బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

- తెలంగాణ భవన్‌లోనే సమావేశాలు
- తాజా రాజకీయ పరిణాలపై చర్చించే ఛాన్స్

హైదరాబాద్,ఏప్రిల్21: భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవం, రజతోత్సవాల ముగింపు కార్యక్రమాలకు సిద్ధం అవుతోంది. ఇందులో భాగంగా ఈ నెల 27వ తేదీన హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కీలక సమావేశం నిర్వహించాలని నిర్ణయించింది. ఈ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు పార్టీ హైకమాండ్ భారీ ఏర్పాట్లు చేస్తోంది. 27వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు తెలంగాణ భవన్‌లో రజతోత్సవ సంబరాల ముగింపు సమావేశం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సమావేశంలో పార్టీ భవిష్యత్తు వ్యూహాలు, సంస్థాగతంగా పార్టీని బలపరిచే అంశాలపై గులాబీ బాస్ మార్గనిర్దేశర చేయనున్నారు. తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం కొత్త సమీకరణాలు ఏర్పడుతున్న నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. గత ఎన్నికల ఫలితాల తర్వాత బీఆర్ఎస్ తన వ్యూహాన్ని పునర్నిర్మించుకునే దిశగా అడుగులు వేస్తోంది. పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో జరిగే ఈ సమావేశం భవిష్యత్తు ఎన్నికల వ్యూహాలు, ప్రజల్లో తిరిగి బలం పెంపొందించుకోవడం, పార్టీ కార్యక్రమాలను వేగవంతం చేయడంపై దృష్టి సారించనుంది. బీఆర్ఎస్ ప్రస్తుతం తన సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్ఠం చేయడానికి ప్రయత్నిస్తోంది. గ్రామస్థాయి నాయకత్వం నుంచి రాష్ట్ర స్థాయి వరకు సమన్వయం పెంచడం, యువతను ఆకర్షించడం, పాత సభ్యత్వాలను తిరిగి క్రియాశీలం చేయడం వంటి అంశాలు ఈ సమావేశంలో ప్రధానంగా చర్చకు రానునట్లు సమాచారం. ఈ నెల 27వ తేదీన తెలంగాణ భవన్‌లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ ముగింపు సమావేశం పార్టీ భవిష్యత్తు దిశను నిర్ణయించే కీలక ఘట్టమని కేడర్ భావిస్తోంది. కేసీఆర్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశం ద్వారా గులాబీ పార్టీ తన రాజకీయ వ్యూహాలను పునరుద్ధరించుకునే అవకాశం ఉంది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ సంస్థాగత నిర్మాణంపై గులాబీ కేడర్‌కు కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ యంత్రాంగాన్ని మరింత బలోపేతం చేయడం, కొత్త కమిటీల ఏర్పాటు, నాయకత్వ బాధ్యతల పునర్వ్యవస్థీకరణపై చర్చ జరిగే అవకాశం ఉంది. అలాగే సభ్యత్వాల పునరుద్ధరణ కార్యక్రమంపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలుస్తోంది. పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కొత్త వ్యూహాలు రూపొందించనున్నట్లు సమాచారం.

# రీల్స్ మోజులో బిల్డంగ్‌పై నుంచి పడ్డ బాలుడు

## చికిత్స పొందుతూ మృతి



హైదరాబాద్,ఏప్రిల్ 21 : గంటలు తరబడి రీల్స్ స్క్రోల్ చేస్తూ టైం వేస్ట్ చేసేవారు కొందరైతే... రీల్స్ కోసం రిస్క్ చేసి ప్రాణాల మీదకు తెచుకునేవారు మరికొందరు. రీల్స్ కోసం రిస్క్ చేసి మరో బాలుడు ప్రాణాలు వదిలాడు. హైదరాబాద్ లో దారుణం జరిగింది. సోషల్ మీడియాలో రీల్స్ చేస్తూ బిల్డింగ్ పై నుంచి జారిపడి బాలుడు మృతి చెందాడు. ఏప్రిల్ 5న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి... హైదరాబాద్‌లోని నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లాపూర్ గాంధీ బొమ్మ బస్తీకి చెందిన 14 ఏళ్ళ బాలుడు మితున్ రీల్స్ చేస్తూ బిల్డింగ్ పైనుంచి పడి మృతి చెందాడు. ఏప్రిల్ 5న జరిగిన ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ మిథున్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రెండు రోజుల క్రితం మృతి చెందాడు. మితున్ బిల్డింగ్ మీద నుంచి కిందపడుతున్న దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డయ్యాయి. బాలుడి మృతదేహాన్ని బీహార్ కు తరలిస్తున్నారు బంధువులు. మితున్ మృతితో అతని కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సమ్మె ఆలోచన విరమించండి

- చర్చలకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధమే
- కార్మికులకు మంత్రి పొన్నం వినతి
- విభజనపై ఎంపి తేజస్వీ వ్యాఖ్యలపై చంద్రబాబుకు లేఖ



హైదరాబాద్, ఏప్రిల్ 22:
టీజీఎస్ఆర్టీసీ కార్మికులు తలపెట్టిన సమ్మెను వెంటనే విరమించాలని వారికి తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. మీ సమస్యలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కార్మికులకు ఆయన స్పష్టం చేశారు. ఆర్టీసి బలోపేతానికి తాము కృషి చేస్తున్నామని అన్నారు. కార్మికులు ప్రయాణికుల దృష్టిలో ఆలోచించాలన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రతి విషయంలోనూ సానుకూలంగా ఉన్నారని అన్నారు. ఇప్పటికిప్పుడు చర్చకు తాము సిద్ధమని ఆయన పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. తెలంగాణకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఫ్రీ బస్సు వద్దంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేర్కొనడం బాధాకరమన్నారు. హైడ్రాను రద్దు చేస్తామంటే కబ్జాదారులకు మద్దతు ఇవ్వడమేనని మంత్రి పొన్నం అభిప్రాయపడ్డారు. జగిత్యాలలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ భారీ సభను నిర్వహించింది. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ మాట్లాడుతూ..తెలంగాణలో రానున్నది తమ ప్రభుత్వమేనని జోస్యం చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే హైడ్రాను రద్దు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ పథకం మహాలక్ష్మి వద్దని మాజీ సీఎం కేసీఆర్ పేర్కొనడం పట్ల పొన్నం తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇదిలావుంటే రాష్ట్ర విభజనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎవరికీ మంచిది కాదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ మేరకు ఏపీ సీఎం చంద్రబాబుకు బహిరంగ లేఖ రాశారు. భాజపా, తెదేపా నేతలు, జనసేన అధినేత వ్యాఖ్యలు సముచితంగా లేవు. రాష్ట్ర విభజన అనుచితంగా జరిగినట్లు చేసే వ్యాఖ్యలు విద్వేషాలు రగిలించేలా ఉన్నాయి. మీరు చొరవ తీసుకుని నేతలకు సర్దిచెప్పాలి. విభజనపై ఎంపీ తేజస్వి వ్యాఖ్యల విషయమై స్పీకర్‌కు లేఖ రాయాలి. ఆ వ్యాఖ్యలను లోక్‌సభ రికార్డుల నుంచి తొలగించేలా చూడాలి. రెండు రాష్ట్రాలు పరస్పర సహకారంతో అభివృద్ధి పథంలో సాగడం తక్షణ అవసరం అని లేఖలో పొన్నం పేర్కొన్నారు. తన వినతిని అర్థం చేసుకుని తగిన విధంగా స్పందిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు.

# అబద్ధాలు చెప్పడంలో కేసీఆర్

- పదేళ్లలో అబద్ధాలతోనే పాలన చేశారు
- ఇప్పుడు పంపకాల పంచాయితీ
- రబీ ధాన్యంసేకరణపై అధికారులతో కోమటిరెడ్డి సమీక్ష



నల్గొండ,ఏప్రిల్21 : అబద్ధాలు చెప్పడంలో కేసీఆర్‌ను మించినోళ్లు లేరని, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శలు చేశారు.కేసీఆర్ గతంలో దళితుడిని సీఎం చేస్తాం.. ఇంటికో ఉద్యోగం ఇస్తాం.. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ బీఆర్ఎస్ అధికారంలోకి ఉన్న పదేండ్లలో హామీలు అమలు చేయలేదని విమర్శించారు. అబద్ధాలు చెప్పి మోసం చేయడం కెసిఆర్ నైజం అని మంత్రి ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడో విచ్ఛిన్నమైందని.. ఆ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం కల్ల అని అన్నారు. కేసీఆర్ ఫ్యామిలీలో పంపకాల కోసం అధిపత్య పోరు జరుగుతుందన్నారు. ఫ్యామిలీ టెన్షన్స్‌తో కేసీఆర్ ఫ్రస్టేషన్లో ఉన్నారని.. అందుకే జగిత్యాల సభలో నోటికి వచ్చినట్లు మాట్లాడారని అన్నారు. కేసీఆర్ ఫస్ట్ ఆయన ఇల్లు చక్కదిద్దుకోవాలని ఆ తర్వాత పార్టీ పునర్నిర్మాణం గురించి ఆలోచించాలని సూచించారు. జీవన్ రెడ్డి లాంటి సీనియర్ లీడర్ బీఆర్ఎస్ పార్టీలో చేరడం సరైన నిర్ణయం కాదని అభిప్రాయపడ్డారు. 2039 వరకు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందని జోస్యం చెప్పారు. జగిత్యాలలో బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తూర్పారబట్టారు. ఈ క్రమంలో కెసిఆర్ ప్రసంగంపై మంత్రి దుయ్యబట్టారు. తెల్లారితే కొందరు నా చావు కోరుకుంటున్నారంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి స్పందించారు. నా చావు కోరుకుంటున్నారని కేసీఆర్ అనడం సరికాదని.. మేమేప్పుడు ఆయన చావుని కోరుకోలేదన్నారు. బీఆర్ఎస్ నాయకులే సీఎం రేవంత్ రెడ్డిని ఇష్టానురంగా ఏకవచనంతో మాట్లాడుతున్నారని.. జనం మార్పు కోరుకుని ప్రజా ప్రభుత్వాన్ని గెలిపిస్తే ఉక్రోషంతో ఊగిపోతున్నారని విమర్శించారు. పదేండ్లలో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని.. చివరకు ఔటర్ రింగ్ రోడ్డుని కూడా అమ్మేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతటి దీన స్థితిలోకి రాష్ట్రాన్ని నెట్టేసి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోవాలని జీవన్ రెడ్డి ఎందుకు నినాదాలు చేశారు..? పేదలకు రేషన్ కార్డులు ఇచ్చినందుకా.. ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నందుకా.. ఎందుకు రేవంత్ ప్రభుత్వం పోవాలని ప్రశ్నించారు. ఇకపోతే రబీ ధాన్యం సేకరణపై అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమీక్ష నిర్వహించారు. యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోళ్లు పెంచాలని ఆదేశించారు. అన్ని కేంద్రాలకు అవసరమైన లారీలు ఇవ్వాలని.. రాత్రి, పగలు ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు పంపాలని పేర్కొన్నారు. ధాన్యం ఎక్కువ వచ్చే గ్రామాలకు ఎక్కువ లారీలు పంపాలి. రోడ్లపై ధాన్యం పోయకుండా స్కూళ్లు, ఫంక్షన్ హాళ్ల వద్ద కేంద్రం పెట్టాలి. గత ప్రభుత్వ హయాంలో పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు. కొత్త రేషన్ కార్డులు ఇచ్చి 3.78 కోట్ల మందికి సన్న బియ్యం ఇస్తున్నాం. కేసీఆర్, రేవంత్‌రెడ్డి, కోమటిరెడ్డితినే బియ్యమే పేదలకు పంపిణీ చేస్తున్నాం. పదేళ్లలో అప్పులు చేసి వెళ్లి.. ఒకేసారి బంగారు తెలంగాణ చేయాలంటే సాధ్యమేనా.. అని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో ధాన్యం నిల్వల విషయంలో రూ.11 వేల కోట్ల కుంభకోణం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కొంత మేర ధాన్యం రికవరీ చేయించాం. నల్గొండ జిల్లాలో క్రిమినల్ కేసులు నమోదయ్యాయని మంత్రి తెలిపారు.

# నటుడు ప్రకాశ్‌రాజ్ వ్యాఖ్యలు

- పంజాగుట్ట స్టేషన్‌లో నటి కరాటే కళ్యాణి ఫిర్యాదు



హైదరాబాద్,ఏప్రిల్ 21 : నటుడు ప్రకాష్ రాజ్ పవిత్రమైన రామాయణంపై చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారం రేపుతున్నాయి. ప్రకాష్ రాజ్ చేసిన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీశాయని ఆరోపిస్తూ నటి, బీజేపీ నాయకురాలు కరాటే కళ్యాణి హైదరాబాద్ లోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటీవల కోజికోడ్‌లో జరిగిన కేరళ లిటరేచర్ ఫెస్టివల్‌లో ప్రకాష్ రాజ్ ప్రసంగిస్తూ.. రామాయణాన్ని వింతగా విశ్లేషించారు. ఒక చిన్నారుల నాటకాన్ని ఉటంకిస్తూ.. శ్రీరాముడు, లక్ష్మణుడు ఉత్తరాది నుండి వచ్చిన వలస కూలీలని, వారు దక్షిణాదికి వచ్చి రావణుడి తోటలో పండ్లు దొంగిలించారని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. అంతేకాకుండా, దీనికి జీఎస్టీ ని ముడిపెడుతూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా అవుతున్నాయి. పవిత్ర ఇతిహాసాన్ని వక్రీకరించి, మతపరమైన సామరస్యాన్ని దెబ్బతీసేలా ఆయన ప్రసంగం ఉందని కళ్యాణి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. కరాటే కళ్యాణి పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ ఎం. రామకృష్ణను కలిసి ఫిర్యాదును అందజేశారు. ప్రకాష్ రాజ్‌పై భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 196 , 299 , 353 , ఐటీ చట్టం సెక్షన్ 67 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆమె కోరారు. రామాయణం అనేది కోట్ల మంది భారతీయుల విశ్వాసం. దానిని వక్రీకరించి మాట్లాడటం దుర్మార్గమైన చర్య అని ఆమె మండిపడ్డారు. వివాదాస్పద వీడియోలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ, సాక్ష్యాధారాలను పోలీసులకు సమర్పించారు. మత విశ్వాసాలను అవమానించేలా, మతాల మధ్య విద్వేషాలు పెంచేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పెట్రోల్ బంక్ దగ్గర అగ్నిప్రమాదం

- లారీలో చెలరేగిన మంటలు

గోదావరిఖని,ఏప్రిల్ 21 : గోదావరిఖనిలో అగ్నిప్రమాదం జరిగింది.. పెట్రోల్ బంక్ దగ్గర ఆగి ఉన్న లారీలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంగళవారం (జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి..గోదావరిఖనిలోని గంగా నగర్ పెట్రోల్ బంక్ దగ్గర అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. గత కొన్నిరోజులుగా పెట్రోల్ బంక్ దగ్గర ఆగి ఉన్న లారీలో మంటలు చెలరేగాయి. భారీగా మంటలు ఎగిసి పడటంతో విద్యుత్ తీగలకు కూడా మంటలు వ్యాపించాయి. లారీలో ఒక్కసారిగా మంటలు చెలరేగడం, పక్కనే పెట్రోల్ బంక్ కూడా ఉండటంతో భయాందోళనకు గురయ్యారు స్థానికులు. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలానికి చేరుకున్న ÷ర్ సిబ్బంది మంటలను ఆర్పేశారు. ÷ర్ సిబ్బంది సకాలంలో స్పందించడంతో పెను ప్రమాదం తప్పిందని అంటున్నారు స్థానికులు. ఈ ఘటనలో ప్రాణనష్టమేమీ జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. ఆగి ఉన్న లారీకి సంబంధించిన వివరాలు, ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టారు పోలీసులు.

# పాలమూరు-రంగారెడ్డిపై అవాస్తవాల ప్రకటన

- 95శాతం ప్రాజెక్టు పూర్తయినట్లు రుజువు చేస్తే రాజీనామ: మంత్రి

హైదరాబాద్, ఏప్రిల్ 22:
పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు సంబంధించి బీఆర్ఎస్ నేతలకు మంత్రి వాకిటి శ్రీహరి సవాల్ విసిరారు. మంగళవారం మంత్రి మాట్లాడుతూ... పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ 95 శాతం పూర్తి అయినట్లు నిరూపిస్తే స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేస్తానని అన్నారు. నిరూపిస్తే ఇక్కడి నుంచి వెళ్లి ఇప్పుడే రాజీనామాకు సిద్ధమని మంత్రి స్పష్టం చేశారు. అంతేకాదు రాజకీయాలకు దూరంగా ఉంటానని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ఇంకా భ్రమల్లో ఉన్నారని.. ఆయన మాటలకు విశ్వసనీయత లేదని మంత్రి వ్యాఖ్యానించారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై పూర్తి విశ్వాసం ఉందని మంత్రి తెలిపారు. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనమని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.

# తెలంగాణలో ఉద్యోగుల బదిలీలకు గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్,ఏప్రిల్21 :
తెలంగాణలో ఉద్యోగుల బదిలీలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బదిలీలపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తూ ప్రభుత్వం జీవో నెంబర్ 38ను విడుదల చేసింది. ఈ బదిలీల పక్రియ మే 1 నుంచి మే 31 వరకు జరగనుంది. ఒకేచోట మూడేళ్లు పనిచేసిన ఉద్యోగుల బదిలీలకు సర్కార్ అనుమతి ఇచ్చింది. నాలుగేళ్లకు మించి ఒకేచోట పోస్టింగ్‌లో ఉండరాదని స్పష్టం చేసింది. భార్యాభర్తలు, దివ్యాంగులు, తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఉద్యోగులకు ముందుగా ప్రాధాన్యం ఉండనుంది. మొత్తం ఉద్యోగులలో 40 శాతానికి మించకుండా మాత్రమే బదిలీలు చేపట్టాలని సర్కార్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. జూన్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా మళ్లీ బదిలీలపై నిషేధం అమల్లోకి రానుంది. బదిలీలను కౌన్సెలింగ్ ద్వారా అత్యంత పారదర్శకంగా చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది.

# తమిళనాడు తీరప్రాంతానికి వర్షహెచ్చరిక

చెన్నై,ఏప్రిల్21 : తమిళనాడు రాష్ట్రంలోని దక్షిణ జిల్లాల తీరప్రాంతాల్లో మోస్తరు వర్షం కురిసే అవకాశముంది. ఈ మేరకు చెన్నై ప్రాంతీయ వాతావరణ పరిశోధన కేంద్రం విడుదల చేసిన ప్రకటనలో వివరాలిలా ఉన్నాయి... ఉత్తర కర్ణాటక నుంచి రాష్ట్రం మీదుగా మన్నార్‌వలైకుడ వరకు ఉపరితల ఆవర్తనం నెలకొంది. ఈ కారణం గా, పశ్చిమ కనుమల సరిహద్దు జిల్లాలు, దక్షిణ జిల్లాల సముద్రీతీరప్రాంతాల్లో మంగళ, బుధవారా ల్లో మోస్తరు వర్షం కురిసే అవకాశముంది. తూణరాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలు, పుదుచ్చేరి, కారైక్కాల్ ప్రాంతాల్లో పొడి వాతావరణం నెలకొంటుంది. రాష్ట్రంలోని అంతర్ జిల్లాల్లో ఈ నెల 23వ తేది వరకు ఉష్ణోగ్రతలు 3 డిగ్రీల వరకు పెరిగే అవకాశముంది. రాజధాని నగరం చెన్నైలో రానున్న 48 గంటల వరకు ఆకాశం మేఘావృతంగా ఉంటూ గరిష్ట ఉష్ణోగ్రత 37 డిగ్రీలు, కనిష్ట ఉష్ణోగ్రత 27 డిగ్రీల సెల్సియ్‌సగా నమోదయ్యే అవకాశముందని వాతావరణ కేంద్రం తెలిపింది.

# పెద్దదస్తగిరి హత్యపై సిబిఐతో విచారణ చేయించండి

**ప్రస్తుత విచారణ అధికారిపై నమ్మకం లేదు**

**మాజీ డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి భార్య దీప్తి**

కడప,ఏప్రిల్21: రియల్ ఎస్టేట్ వ్యాపారి, వైసిపి నేత పెద్ద దస్తగిరి హత్యలో తన భర్త మాజీ డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డికి ఎటువంటి సంబంధం లేదని ఆయన సతీమణి బండి దీప్తి వెల్లడించారు. మంగళవారం అంగడి వీధిలోని ఆమె నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఆమె మాట్లాడుతూ పెద్ద దస్తగిరి హత్య కోణం, హత్య విచారణ కోణం వేరువేరుగా ఉన్నాయని పేర్కొన్నారు. తన భర్తకు పెద్ద దస్తగిరికి స్నేహ సంబంధాలు ఉన్నాయని తెలిపారు. అయితే ఎటువంటి వ్యాపార లావాదేవీలు లేవని చెప్పారు. పెద్ద దస్తగిరి ఇంట్లో నూరు కోట్లు విలువ చేసే డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు చెబుతున్నారని, ఇందులో ఒక లక్ష రూపాయలైనా,ఒక సైట్ అయినా దస్తగిరితో తన భర్త అగ్రిమెంట్ చేసుకోలేదని పేర్కొన్నారు. అలా లావాదేవీలు ఉన్నట్లు నిరూపించాలని తెలిపారు. పెద్ద దస్తగిరి హత్య జరిగిన వారం తర్వాత విచారణ అధికారిని మార్చివేశారని చెప్పారు. ప్రస్తుత ఉన్న అధికారిపై తనకు అనుమానం ఉందన్నారు. కేసును తప్పుదోవ పట్టిస్తున్నట్లు అర్థమవుతుందన్నారు. కేసులో ఇరికించే ప్రయత్నం చేస్తున్నట్లు గత అనుభవాల దృష్ట్యా అర్థం అవుతోందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వైసిపి ని, తన భర్తను టార్గెట్ చేసినట్లు భావిస్తున్నామన్నారు. విచారణ పారదర్శకంగా కొనసాగేందుకు తాము పూర్తిగా సహకరిస్తామన్నారు. భర్త నిత్యా నందరెడ్డి తనకు అందుబాటులోకి వస్తే మీడియా సమక్షంలో లొంగి పోవాలని చెబుతానని పేర్కొన్నారు. నిజా నిజాలు నిర్ధారణ కాకుం డానే తన భర్తను బలి పశువును చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. సిబిఐ, సిట్ తో విచారణ చేయించాలని కోరారు. ప్రస్తుతం ఉన్న విచారణ అధికారిపై తమకు నమ్మకం లేదని తెలిపారు.

## ఔను .. లాయర్లతో మాట్లాడడానికే ఢిల్లీ వెళ్లా

విచారణకు రానుంది. ఆ కేసు గురించి కూడా న్యాయవాదులతో చర్చించాం అన్నారు. ఈ కేసులో అప్పటి ముఖ్యమంత్రి, హోం మంత్రి కూడా ఇంప్లీడ్ అయ్యారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక హోంశాఖ తరఫున అనామక లాయర్‌ను పెట్టారు. నిందితుల తరఫున పేరు మోసిన లాయర్ ముకుల్ రోహత్గీని పెట్టుకున్నారు. రేపటి విచారణలో ముద్దాయిగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నారు. గత నాలుగున్నరేళ్లుగా ఆయన స్టే మీద ఉన్నారు. రేవంత్‌రెడ్డి దిల్లీలో రాత్రి రాహుల్‌గాంధీతో, ఉదయం భాజపా వాళ్లతో తిరిగారు. కేసీఆర్ నిన్న బయటికి వచ్చినందుకే రెండో విడత రైతు భరోసా విడుదల చేశారు. పంట పెట్టుబడిగా ఇవ్వాల్సింది.. పంట చేతికి వచ్చాక వేశారు. కాళేశ్వరం మొత్తం కూలిపోయిందని ఇన్నాళ్లు దుష్ప్రచారం చేశారని హరీశ్‌రావు అన్నారు. నేను ఢిల్లీ వెళ్తే సీఎంవో నుంచి లీకులు ఇచ్చారు. విషయం లేనివారే ఇలాంటి ప్రచారాలు చేస్తారు. నా ఢిల్లీ పర్యటనలో ఎలాంటి దాపరికం లేదు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచే ఢిల్లీకి వెళ్లా. ఫిరాయింపుల కేసుపై చర్చించేందుకే ఢిల్లీ వెళ్లాం' అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ కుట్రలను ఎదుర్కోవడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు మాజీ మంత్రి హరీశ్ రావు వెల్లడించారు.జగిత్యాలలో బీఆర్ఎస్ సభ సమయానికే కాంగ్రెస్ సభ పెట్టడంపై మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లుందని సెటైర్లు వేశారు. కేసీఆర్ స్థాయి ఏంటో, రేవంత్ స్థాయి ఏంటో ప్రజలకు తెలుసన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ వైపే ఉన్నారన్నారు. జగిత్యాల సభలో కేసీఆర్ హుందాగా మాట్లాడారని తెలిపారు. నిన్నటి సభలో రేవంత్ పేరును కేసీఆర్ లేవనెత్తారా అని ప్రశ్నించారు. కానీ రేవంత్ పదేపదే క ఎసిఆర్ పేరు ఎత్తడం, ఆయనకున్న భయాన్ని గుర్తు చేసిందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ ఇప్పటికైనా హుందాగా మాట్లాడితే వచ్చే ఎన్నికల్లో కనీసం డిపాజిట్లయినా దక్కుతాయని మాజీ మంత్రి హితవుపలికారు. మిగిలిన రెండున్నరేళ్లయినా మంచి పాలన అందించాలని సూచించారు.కేసీఆర్ సభకు పోటీగా సీఎం రేవంత్ రెడ్డి నిన్న సభ పెట్టి తన కురచ బుద్ధి బయట పెట్టుకున్నాడని విమర్శించారు. జగిత్యాలలో కేసీఆర్ సభను ముందుగానే నిర్ణయించామని.. కానీ సంకుచిత మనస్తత్వంతో రేవంత్ రెడ్డి పోటీగా సభ పెట్టారని అన్నారు. కేసీఆర్ మాట్లాడే సమయానికి మైక్ పట్టుకున్నాడని విమర్శించారు. పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లుగా రేవంత్ రెడ్డి తీరు ఉందని ఎద్దేవా చేశారు. సోషల్‌మీడియాలో కేసీఆర్ ప్రసంగాన్ని 36లక్షల మంది లైవ్ చూశారని హరీశ్‌రావు తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని కనీసం 4 లక్షల మంది కూడా చూడలేదని అన్నారు. కాంగ్రెస్ అఫిషియల్ సైట్‌లో కేవలం 54 మంది చూశారని పేర్కొన్నారు. రేవంత్ స్థాయి ప్రజలకు అర్థమైందని అన్నారు. ఇప్పటికైనా నీ స్థాయి తెలుసుకో అని రేవంత్ రెడ్డికి హితవు పలికారు. కేసీఆర్ ప్రసంగం అంతా హుందాగా ఉందని హరీశ్‌రావు తెలిపారు. కేసీఆర్ రేవంత్ రెడ్డి పేరు కూడా తీయలేదని పేర్కొన్నారు. కానీ రేవంత్ రెడ్డి ఎంతో ఫ్రస్టేషన్‌తో మాట్లాడారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రసంగం స్ట్రీట్ మెన్ కంటే ఘోరంగా ఉందని విమర్శించారు. రేవంత్ రెడ్డి స్పీచ్‌ను ప్రజలు చూడలేదంటేనే స్టేట్ మూడ్ తెలిసిపోయిందని వ్యాఖ్యానించారు. కేసీఆర్ సూచనలు పాటించి.. రెండున్నరేళ్లలోనైనా సరిగ్గా పనిచేస్తే కనీసం డిపాజిట్లు అయినా దక్కుతాయని అన్నారు. కేసీఆర్ వ్యాఖ్యలను బాధ్యతగా తీసుకుంటే బాగుంటుందని అన్నారు.

## తెలంగాణలో పెట్టుబడులకు అవకాశం

హెల్త్ టెక్ రంగాల్లో కలసి పని చేసేందుకు రోడ్ మ్యాప్ సిద్ధంగా ఉందని చెప్పుకొచ్చారు. 'తెలంగాణ-నార్వే వర్కింగ్ గ్రూప్' ఏర్పాటు ప్రతిపాదనపై కూడా చర్చించారు. పెట్టుబడులకు తెలంగాణతో కలిసి పనిచేయడానికి నార్వే సిద్ధమని రాయబారి వెల్లడించారు.

## అబద్ధాలు చెప్పడంలో కెసిఆర్ దిట్ట

మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆనాటి నుంచి కేసీఆర్ కోవర్టు. ఆయన పేరుకే కాంగ్రెస్.. నిజానికి బీఆర్ఎస్ కార్యకర్త అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సివిల్ సప్లయ్‌లో అక్రమాలను ఉత్తమ్ కొనసాగిస్తున్నారు. కేంద్రం తీసుకొచ్చిన బిల్లులో కరెంట్ మీటర్ అనేది లేనేలేదు. రైతుల వద్ద కరెంట్ బిల్లు వసూలు చేయాలని కేంద్రం ఎక్కడా చెప్పలేదు. ఆదివాసీలకు పోడు భూములకు పట్టాలు ఇస్తానని కేసీఆర్ హామీ ఇచ్చారు. ఆదిలాబాద్‌లో పోడు భూముల పట్టాలు అడిగిన మహిళలపై దౌర్జన్యాలు చేయించారు. తెలంగాణలో రైతులను ఆదుకోలేదు కానీ, పంజాబ్‌కు వెళ్లి చెక్కులు ఇచ్చి వచ్చారని అర్వింద్ విమర్శించారు.

## మరో సకలజనుల సమ్మెలా ఆర్టీసీ సమ్మె

ఆర్టీసీని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందన్నారు. ఆర్టీసీని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే కుట్రలో భాగంగానే ఇస్తున్నారని విమర్శించారు జేఏసీ చైర్మన్ వెంకన్న. సమ్మె చేయకుండా కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని.. ఎవరు భయపడొద్దని.. కార్మికులు అందరూ సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నారంటూ స్పష్టం చేశారాయన. కాలయాపన కోసమే కమిటీ అంటున్నారని.. మెట్రో రైల్ వ్యవస్థను వెంటనే విలీనం చేసిన ప్రభుత్వం.. ఆర్టీసీ విషయంలో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రశ్నించారు.. ప్రభుత్వం పిలిస్తే చర్చలకు వెళ్లటానికి జేఏసీ సిద్ధంగా ఉందని వెల్లడించారు.

## మహిళా బిల్లు వీగడానికి కాంగ్రెస్ కారణం

ప్రధాని మోదీకి మంచి పేరు వస్తుందనే అడ్డుకున్నారంటూ ఎంపీ అరుణ మండిపడ్డారు. 'రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కింది. మహిళలను అవమానపరిచిన కాంగ్రెస్ పార్టీకి సమయం వచ్చినప్పుడు బుద్ధిచెప్పాలి. జీడీపీ ప్రకారం డీలిమిటేషన్ చేయాలంటున్న సీఎం రేవంత్ రెడ్డి.. హైదరాబాద్‌లో అధికంగా సీట్లు పెరగాలనే ఉద్దేశమా అని అన్నారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందనేది కేవలం అపోహనే అన్నారు. ఈనెల 24న గవర్నర్ శివప్రతాప్ శుక్లా మహబూబ్ నగర్‌లో పర్యటించనున్నారు. 'ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్'లో గెలుపొందిన క్రీడాకారులకు గవర్నర్ బహుమతులు ప్రదానం చేస్తారు' అని ఎంపీ అరుణ వెల్లడించారు. ఆయన పర్యటనకు ప్రజలు హాజరు కావాలన్నారు.

## తమిళనాడు ఘటన తరహాలో కేరళలో ఘటన

పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. త్రిస్సూర్ తిరువంబడిలోని ఓ బాణసంచా తయారీ యూనిట్లో ఈ సంఘటన జరిగింది. 24న జరగాల్సిన నమూనా బాణసంచా కోసం ఆ కేంద్రంలో సామగ్రిని ఉత్పత్తి చేస్తున్నట్టుతెలుస్తోంది.ఒక్కసారిగాపేలుడుసంభవించడంతో ఆ శబ్దం సుమారు కొన్ని కిలోమీటర్ల మేర వినిపించినట్టు స్థానికులు తెలిపారు. తొలుత దీన్ని భూప్రకంపనలుగా భావించినట్టు వారు తెలిపారు. పేలుడు అనంతరం ఆ ప్రాంతమంతా దట్టమైన పొగలు అలుముకున్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని సహాయక చర్యలు ముమ్మరం చేశారు. అయితే.. నల్లటి పొగలు, మరోసారి పేలుడు సంభవించిన కారణంగా సహాయక చర్యలు కష్టతరంగా మారాయని అక్కడి అధికారులు వెల్లడించారు. ఆ యూనిట్లో పేలని బాణసంచా పదార్థాలు ఇంకా ఉన్నాయనే అనుమానంతో.. అత్యంత జాగ్రత్తగా సహాయక కార్యకలాపాలు సాగుతున్నాయి. పేలుడుకు గల కచ్చితమైన కారణాలేమిటో ఇంకా తెలియరాలేదు.

## ఎంపిటిసి, జడ్పిటిసిలకు సిద్ధం కండి

ప్రభుత్వం ఇప్పటికే భర్తీ చేసిందని వెల్లడించారు. ఆరోగ్య శాఖలో ఇంకో 3 నెలల్లో మొత్తం 20 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇస్తున్న సన్నబియ్యం పథకం దేశంలో ఎక్కడా లేదని దామోదర రాజనర్సింహ అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి పౌరుడికి డిజిటల్ హెల్త్ కార్డులు పంపిణీ చేస్తామని చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదని అన్నారు. 200 కోట్ల రూపాయల అభివృద్ధి పనులతో సింగూరు ప్రాజెక్ట్‌ను టూరిజం స్పాట్‌గా మారుస్తామని మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జహీరాబాద్ ఎంపీ సురేశ్ షెట్కార్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, నీలం మధు, కాట శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు.

## ప్రచారంలో ఖర్గే వివాదదాస్పద వ్యాఖ్యలు



విమర్శించారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారం చివరి రోజైన మంగళవారంనాడు ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా, ప్రచార సభలో చేసిన టెర్రరిస్టు వ్యాఖ్యలపై ఖర్గే వివరణ ఇచ్చారు. బీజేపీ ప్రభుత్వం రాజకీయ పార్టీలను, అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేస్తోందని, సీబీఐ, ఈడీ, ఆదాయం పన్ను శాఖ వంటి సంస్థలను దుర్వినియోగం చేస్తోందని అన్నారు. ఆ సందర్భంలోనే తాను మాట్లాడానని, మోదీని టెర్రరిస్టు అని తాను అనలేదని చెప్పారు. ప్రభుత్వం దర్యాప్తు సంస్థలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోందని చెప్పడమే తన ఉద్దేశమని వివరించారు. కాంగ్రెస్, డీఎంకే కూటమి సాగించిన ప్రచారంపై మీడియా అడిగినప్పుడు, చాలాబాగా జరిగిందని, అన్ని చోట్ల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం తమ కూటమి మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని ఖర్గే సమాధానమిచ్చారు. రాహల్ గాంధీ, స్టాలిన్ ఒకే వేదిక నుంచి ప్రచారం సాగించకపోవడంపై అడిగినప్పుడు, ఆ విధంగా చూడకూడదని, ప్రతి ఒక్కరూ ప్లానింగ్ ప్రకారమే ప్రచారం చేస్తుంటారని చెప్పారు. 'నేను ఒకచోట నుంచి ప్రచారం చేస్తే, రాహుల్ మరో చోట ఉంటారు. ఎవరు ఎక్కడ ప్రచారం చేసినా సమష్టి ఆలోచనతోనే ప్రచారం సాగుతుంది. అంతా కలిసికట్టుగా పోరాటం సాగించాం. మేము గెలుస్తాం' అని ఖర్గే సమాధానమిచ్చారు. మోదీని ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలపై భాజపా తీవ్రంగా స్పందించింది. ఈ అవమానకర వ్యాఖ్యలపై ఖర్గే, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. ఈ వివాదంపై కాంగ్రెస్ అధ్యక్షుడు స్పందించారు. తాను ఎప్పుడూ మోదీని ఉగ్రవాది అని అనలేదన్నారు. ప్రజలు, రాజకీయ పార్టీలను ఆయన భయభ్రాంతులకు గురిచేస్తున్నారని చెప్పడమే తన ఉద్దేశమని వివరణ ఇచ్చారు. ప్రధాని మోదీపై ఖర్గే చేసిన వ్యాఖ్యలను బీజేపీ ఎంపీ సంబిత్ పాత్ర ఖండించారు. కాంగ్రెస్ పార్టీ మైండ్‌సెట్‌కు ఆయన చేసిన వ్యాఖ్యలు అద్దంపడతాయన్నారు. ఆయన నోరుజారి ఈ వ్యాఖ్యలు చేయలేదని, ఉద్దేశపూర్వకంగా చేసినవేనని అన్నారు. రాహుల్ గాంధీ ప్రతిరోజూ తన ప్రసంగాల్లో ప్రధానిని నిందిస్తుంటారని, ఈరోజు రాహుల్ తర ఫున మల్లికార్జున్ ఖర్గే ఆపని చేశారని అన్నారు. ఇదే కాంగ్రెస్ పార్టీ ఒసామా బిన్ లాడెన్‌ను ఒసామాజీ అని, జకీర్ నాయక్‌ను శాంతిదూత అని సంబోధిస్తుంటుందని ఎద్దేవా చేశారు. ప్రధానిని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు నిందించినా ప్రజలు శిక్షిస్తూనే వచ్చారని, ఈసారి కూడా ప్రజలు గట్టి సమాధానం ఇస్తారని అన్నారు.

# వైసిపి రాజకీయ పార్టీ కానేకాదు

- రాజకీయ హత్యలకు డెన్‌గా మారింది
- పార్టీ అనుమతులపై ఇసి ఆలోచన చేయాలి
- దస్తగిరి హత్యతో వైసిపి నైజం మరింత బయటపడింది
- మంత్రి కొలుసు పార్థసారథి సంచలన వ్యాఖ్యలు



**అమరావతి, ఏప్రిల్ 22 :** వైసీపీ రాజకీయ పార్టీ కాదని.. హత్య రాజకీయాలకు డెన్‌గా తయారైందని ఆంధ్రప్రదేశ్ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజకీయ పార్టీగా కొనసాగే అర్హత వైసీపీకి లేదని ధ్వజమెత్తారు. ఆ పార్టీ అనుమతులపైన ఎలక్షన్ కమిషన్ కూడా ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. వైసీపీ కార్యకర్త పెద్ద దస్తగిరి హత్య వెనక ఆ పార్టీ పెద్దల హస్తం ఉందని ఆరోపించారు. ఐదేళ్ల అధికారాన్ని అడ్డుపెట్టుకొని దోచుకోవడం, దాచుకోవడమే జగన్ పార్టీ చేసిందని విమర్శించారు. మంగళవారం అమరావతి వేదికగా మంత్రి పార్థసారథి మీడియాతో మాట్లాడారు. చీకట్లో చంపడం.. పగలు వెళ్లి పరామర్శించడం వైసీపీ నేతలకు అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు.పెద్ద దస్తగిరి ఇంట్లో వందల కోట్ల విలువ చేసే డాక్యుమెంట్లు దొరికాయని మంత్రి కొలుసు పార్థసారథి ప్రస్తావించారు. జగన్ మేనమామ, మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి కుటుంబ సభ్యుల పేరు మీద ఉన్న ఆస్తుల డాక్యుమెంట్లు, హత్యకు గురైన పెద్ద దస్తగిరి ఇంట్లో ఎలా లభించాయని ప్రశ్నించారు. హత్యకు గురైన పెద్ద దస్తగిరి.. కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డికి అత్యంత ముఖ్యుడని చెప్పుకొచ్చారు. ఆస్తులు, అధికారం కోసం వైసీపీ నేతలు ఎంతకైనా దిగజారుతారని విమర్శించారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య నుంచి, పెద్ద దస్తగిరి హత్య వరకు వైసీపీ ఒకే తరహా నాటకమాడుతోందని ఎద్దేవా చేశారు. పెద్ద దస్తగిరి హత్యకు ప్రధాన కారకులైన వారు.. ఇప్పుడు మొసలికన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. వైసీపీ నేతలు చేసిన పాపాలను ప్రజలు క్షమించరని హెచ్చరించారు. వైసీపీని ఒక రాజకీయ పార్టీగా ప్రజలు చూడటం లేదని.. రాజకీయాల్లో కొనసాగే అర్హత ఆ పార్టీకి లేదని మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన ధనదాహం, అధికారదాహానికి ఎవరు అడ్డొచ్చినా తల్లైనా, చెల్లైనా, బాబాయ్ అయినా ఎవరైనా ఒకటేనని ఎద్దేవా చేశారు.

## గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వాలి

- ఉపాధి హామీని మరింతగా విస్తరించాలి
- ఎక్స్ వేదికగా జగన్ పోస్ట్



**అమరావతి,ఏప్రిల్:** గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ప్రభుత్వ మద్దతు క్రమంగా తగ్గిపోతుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.. గ్రామీణ ప్రజలకు కీలకంగా ఉపయోగపడే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపిస్తూ ఎక్స్ వేదికగా స్పందించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావాలంటే ఎంజీఎన్ఆర్ఈజీఏ పథకం సమర్థవంతంగా అమలు కావడం అత్యంత కీలకమని జగన్ పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజల చేతిలో ఖర్చు చేయగలిగే ఆదాయం పెరుగుతుందని, దాంతో గ్రామీణ మార్కెట్లలో వినియోగం పెరిగి ఆర్థిక చలనం వస్తుందని వివరించారు. ఎక్కువగా ఖర్చు చేసే వర్గాల చేతిలో డబ్బు ఉంటే గ్రామీణ ఆదాయ వినియోగం పెరుగుతుందని, అది మొత్తం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మేలు చేస్తుందని అన్నారు వైఎస్ జగన్. గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎంజీఎన్ ఆర్ఈజీఏ అమలులో దేశవ్యాప్తంగా అగ్రగామి రాష్ట్రంగా గుర్తింపు పొందిందని గుర్తు చేశారు. అయితే, గత రెండేళ్లుగా టీడీపీ కూటమి ప్రభుత్వ హయాంలో ఈ పథకం పనితీరు తీవ్రంగా పడిపోయిందని జగన్ విమర్శించారు. లేబర్ బ్జడెట్, పని చేసిన కుటుంబాల సంఖ్య, ఖర్చు చేసిన నిధులు వంటిఅన్నిఅంశాల్లో గణనీయమైన తగ్గుదల కనిపిస్తోందని ఆరోపించారు. గత రెండేళ్లలో జీఎస్టీ, సేల్స్ ట్యాక్స్ వృద్ధి రేట్లు కూడా తగ్గాయని జగన్ తెలిపారు. ఇది ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయిందనే సంకేతమని అన్నారు. ప్రజల చేతిలో డబ్బు లేకపోవడంతో డిమాండ్ పడిపోతుందని, దాని ప్రభావం వ్యాపార రంగంపై కూడా పడుతోందని చెప్పారు. ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాల్సిన ప్రభుత్వం విఫలమవుతోందని దుయ్యబట్టారు.. అవినీతి ఆరోపణలు, సంపద కూడబెట్టాలనే అధిక ఆశలతో ప్రభుత్వం దారి తప్పుతోందని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న అసలు సమస్యలను పట్టించుకునే స్థితిలో ప్రభుత్వం లేదని మాజీ సీఎం జగన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## ఎందరో ఆత్మబలిదానాలతో తెలంగాణ

### ఏ ఒక్కరి వల్లనో రాలేదు: కడియం



**జనగామ,ఏప్రిల్21 :** సకల జనుల పోరాటం, ఎందరో ఆత్మబలిదానాల వల్లే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఏ ఒక్కరి వల్లనో తెలంగాణ ఏర్పడలేదన్నారు. అయితే దీనిని తానే తెచ్చానని కెసిఆర్ చెప్పుకోవడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. మంగళవారం మీడియాతో మా ట్లాడుతూ.. వచ్చిన తెలంగాణ కల్వకుంట్ల కుటుంబం పాలైందని విమర్శించారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని అడ్డుపెట్టుకుని కల్వకుంట్ల కుటుంబం మాత్రమే వేల కోట్ల ఆస్తులను కూడబెట్టుకుందని ఆరోపించారు. ఇప్పుడు వాళ్లే నీతులు మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. 'నేను ఎప్పుడూ తప్పుడు పనులు చేయలేదు. నిజాయితీగా, నిక్కచ్చిగా ఉన్నాను కాబట్టి రాజకీయాలలో నిలబడగలిగాను' అని ఎమ్మెల్యే వెల్లడించారు. అవినీతి, అక్రమాలకు దూరంగా ఉన్నానని.. అందుకే 35 ఏళ్లుగా రాజకీయాలలో కొనసాగుతున్నట్లు ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. గతంలో తప్పుడు పనులు చేసి తలవంపులు తీసుకువచ్చిన వారుచాలా మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నేను ఎమ్మెల్యేగాఉన్నన్నిరోజులు నియోజకవర్గ ప్రజలు గర్వపడే విధంగానే నా పనితీరు ఉంటుంది' అని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు.

## 23న ఎపి ఈసెట్ ప్రవేశ పరీక్ష

- హాజరు కానున్న33,751 మంది విద్యార్థులు
- నిమిషం ఆలస్యం అయినా పరీక్షకు అనుమతి లేదు
- ఎపీ ఈసెట్ చైర్మెన్ ఆచార్య హెచ్. సుదర్శన రావు




**అనంతపురం,ఏప్రిల్ 21 :** అనంతపురం జేఎన్టీయూ మరియు ఉన్నత విద్యా మండలి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏపీ ఈసెట్ 2026 పరీక్ష ఈనెల 23 గురువారం జరుగనుంది. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు సాయంత్రం సెషన్ రెండు గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఏపీ ఈసెట్ చైర్మన్ ,అనంతపురం జేఎన్టీయూ ఉపకులపతి ఆచార్య హెచ్ సుదర్శన రావు తెలిపారు. మంగళవారం జేఎన్టీయూ ఆర్యభట్ ఆడిటోరియంలో ఏపీ. ఈసెట్‌ఏ -2026 పరీక్ష లు సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతపురం జేఎన్టీయూ ఏపీ ఈసెట్ పరీక్షను పదవ సారి విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఏపీ ఈసెట్ 14 విభాగాల్లో నిర్వహించే పరీక్షల కోసం 33,751 మంది అభ్యర్థులు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఇందుకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ లో 94 పరీక్ష కేంద్రాలు తెలంగాణలోని హైదరాబాద్ లో ఒక పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు ఈ పరీక్ష కేంద్రాలన్నీ కూడా అన్ని జిల్లాల్లోని 47 పట్టణాల్లో ఉంటాయన్నారు. అత్యధికంగా దరఖాస్తులు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ కి 11,924 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఎల క్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ 9305, దరఖాస్తులు, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ కి 5165 అప్లికేషన్లు, మెకానికల్ ఇంజనీరింగ్ కి 412 సివిల్ ఇంజనీరింగ్ కి 2,427 ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్ 75 ధరఖాస్తులు, అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కి 48, బిఎస్సి గణితం కు 30, సిరామిక్ టెక్నాలజీకి ఒక దరఖాస్తు, మైనింగ్ ఇంజనీరింగ్ 31, ఫార్మసీ 243, మెటలాజికల్ ఇంజనీరింగ్ కి 68 దరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా అభ్యర్థులు దరఖాస్తుల చేసుకో వడం జరిగిందన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తు గడువు గత నెల 28 తో ముగిసిందని ఆలస్య రుసుము లేకుండా 33,210 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, రూ. 1000 ఆలస్య రుసుముతో అందిన దరఖాస్తులు 286 మంది, రూ. 2000 ఆలస్యరసంతో 200 మంది రూ. 4,000 ఆలస్య రుసుముతో 31 మంది రూ 10,000 ఆలస్యరసముతో 24 మంది, మొత్తం 33,751 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులంతా కూడా ఇప్పటికీ హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకున్నట్లు తెలిపారు. హాల్ టికెట్ డౌన్లోడ్ లో ఎటువంటి ఇబ్బందులు ఉన్నా ఏపీ ఈసెట్ కన్వీనర్ ను సంప్రదించాలని కోరారు.

## సింగపూర్ చేరుకున్న ఎపి మంత్రుల బృందం

### సుపరిపాలన, ఆధునిక పాలనపై అధ్యయనం

### వారం పాటు సింగపూర్‌లో మంత్రుల పర్యటన

**అమరావతి,ఏప్రిల్ 21 :** ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వానికి చెందిన ఏడుగురు మంత్రుల బృందం అధికారిక పర్యటన నిమిత్తం సింగపూర్ చేరుకుంది. ఈ నెల 27వ తేదీ వరకు మొత్తం ఏడు రోజుల పాటు ఈ పర్యటన కొనసాగనుంది. మంత్రుల సింగపూర్ పర్యటనకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా అనుమతి ఇచ్చిన విషయం విదితమే.. సుపరిపాలన, ఆధునిక పరిపాలనా విధానాలు, ఉత్తమ పాలనా పద్ధతులు అధ్యయనం చేయడం ఈ పర్యటన ప్రధాన ఉద్దేశ్యంగా ప్రభుత్వం వెల్లడించింది. సింగపూర్‌లో అమలవుతున్న సమర్థవంతమైన పాలనా నమూనాలను పరిశీలించి, వాటిని రాష్ట్ర అభివృద్ధికి అన్వయించుకునే దిశగా ఈ పర్యటన ఉపయోగపడనుంది. ఈ పర్యటనలో మంత్రులు అచ్చెన్నాయుడు, పి. నారాయణ, అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్ధన్ రెడ్డి, సత్యకుమార్ యాదవ్, వంగలపూడి అనిత, నాదెండ్ల మనోహర్ పాల్గొంటున్నారు. మంగళవారం ఉదయం సింగపూర్ చేరుకున్న మంత్రుల బృందానికి అక్కడి తెలుగు సంఘం ఘన స్వాగతం పలికింది. స్థానిక తెలుగు అసోసియేషన్ ప్రతినిధులు వారిని ఆత్మీయంగా ఆహ్వానించారు. సింగపూర్‌లో ఆధునిక పరిపాలనా విధానాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పట్టణ ప్రణాళిక, ప్రజా సేవల నిర్వహణ వంటి అంశాలను మంత్రుల బృందం అధ్యయనం చేయనుంది. అలాగే సింగపూర్ ప్రభుత్వ భాగస్వామ్యంతో రూపొందిన సింగపూర్-ఏపీ జాయింట్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ వరల్డ్ క్లాస్ (అవగాహన ఒప్పందం కింద శిక్షణ కార్యక్రమాల్లో కూడా పాల్గొననున్నారు. ఈ ఒప్పందంలో భాగంగా సింగపూర్ పాలన నమూనా, రాజకీయ జవాబుదారీతనం, నేషన్ ఫస్ట్ వంటి నాయకత్వ సూత్రాలపై నిర్వహించే ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ కార్యక్రమంలో మంత్రులు పాల్గొననున్నారు. ఈ పర్యటన ద్వారా రాష్ట్ర పరిపాలనలో కొత్త మార్పులు, ఆధునిక విధానాల అమలు దిశగా కీలక నిర్ణయాలు వెలువడే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

## భూ వివాదాల పరిష్కారంలో తెలంగాణకు కొత్త దిశ



కుటుంబాలకు నమ్మకమని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెవెన్యూ సంస్కరణలు చేపట్టామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరించారు. ఐదు మండలాల్లో పైలట్‌గా భూభారతి అమలవుతోందని చెప్పుకొచ్చారు. ల్యాండ్, సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలు ఒకే ఎ÷-లాట్‌ఫామ్‌లోకి తీసుకొచ్చామని తెలిపారు. దేశానికి ఆదర్శంగా భూభారతి పోర్టల్ ఉంటుందని వ్యాఖ్యానించారు. కూసుమంచిలో చారిత్రాత్మకంగా తొలి నమోదు చేశామని వివరించారు. రైతు భూమి హక్కులకు ఓ స్పష్టత ఇచ్చామని.. సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పుకొచ్చారు. సర్వే మ్యాప్‌తో యాజమాన్యంపై ఎలాంటి సందేహం లేకుండా చర్యలు చేపట్టామని అన్నారు. ఆధునాతన టెక్నాలజీతో ఖచ్చితమైన భూసర్వేలు చేపడతామని.. దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

డిమాండ్ చేశారు. ఆర్‌టిసి కార్మికులంటే లెక్కలేనితనంతో ప్రభుత్వం వ్యవహరిస్తోందని కవిత మండిపడ్డారు. ఆర్‌టిసిలో కార్మికులు లేకుండా చేసి సంస్థను ప్రైవేట్ పరం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఆర్‌టిసి కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. సమ్మెకు దిగిన ఆర్టిజన్లను బెదిరించి విధుల్లో చేరేలా ఒత్తిడి చేశారని అన్నారు. ప్రజలందరూ సమస్యల్లో ఉంటే అధికార, ప్రతిపక్షాలు రాజకీయాలు చేయడానికే ప్రాధాన్యత ఇస్తున్నాయని మండిపడ్డారు. కార్మికులంటే ఈ ప్రభుత్వానికి లెక్కలేదని అన్నారు. ఆర్‌టిసిని ప్రైవేటుపరం చేసే కుట్రలను అడ్డుకుంటామని హెచ్చరిచారు. వెంటనే ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేయాలని కవిత డిమాండ్ చేశారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే ప్రభుత్వం, ప్రతిపక్షం సభలు పెట్టాయంటూ మండిపడ్డారు. ప్రతిపక్షం ఉట్టికథలు చెబితే.. ప్రభుత్వం పిట్టకథలు చెప్పిందంటూ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ సభలో బీజేపీపై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ల గురించి ఎందుకు మాట్లాడలేదని జాగృతి అధ్యక్షురాలు నిలదీశారు. వెయ్యి ఏళ్ళైనా బీఆర్ఎస్ మారదని కవిత వ్యాఖ్యానించారు.

# కేసీఆర్, రేవంత్‌లకు బిజెపి భయం పట్టుకుంది!

- అప్పులు, లెక్కలపై బహిరంగ చర్చకు నేను సిద్ధం
- రాష్ట్రాన్ని పీల్చి పిప్పి చేసిన రెండు ప్రభుత్వాలు
- బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు



**బలగం టీవి, హైదరాబాద్**

జగిత్యాలలో కేసీఆర్, భూపాలపల్లిలో రేవంత్ రెడ్డి మాటల్లో ఓటమి భయం స్పష్టంగా కనిపిస్తోందని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అన్నారు. బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో బిజెపి ఎదుగుదలను చూసి ఓర్చుకోలేక ఈ రెండు పార్టీలు నాటకాలు ఆడుతున్నాయని విమర్శించారు.

**భయంలో కేసీఆర్, రేవంత్..**

“ఒకరు మళ్లీ అధికారంలోకి వస్తామంటున్నారు, మరొకరు పరిస్థితి మారుతుందని చెబుతున్నారు. కానీ ఇద్దరూ బిజెపిని టార్గెట్ చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే అన్న వాస్తవం వాళ్లను కలవరపెడుతోంది” అని రాంచందర్ రావు పేర్కొన్నారు. మోటార్లకు మీటర్లు పెడతామంటూ కేసీఆర్ అబద్ధాలు చెబుతున్నారని, గత పదేళ్లలో రాష్ట్రానికి చేసిన లక్షల కోట్ల అప్పులపై చర్చకు సిద్ధమా? అని ఆయన సవాల్ విసిరారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్న లెక్కలపై కూడా బహిరంగ చర్చకు తాము సిద్ధమని స్పష్టం చేశారు.

**కాళేశ్వరంపై రక్షణ ఒప్పందం:**

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, సుందిల్ల, అన్నారం బ్యారేజీల్లో జరిగిన లోపాలపై రేవంత్ సర్కార్ ఇప్పటికీ పూర్తిస్థాయి విచారణ చేయడం లేదని రాంచందర్ రావు మండిపడ్డారు. కేసీఆర్, రేవంత్ రెడ్డి మధ్య లోపాయకారి ఒప్పందం నడుస్తోందని ఆరోపించారు. “గతంలో ఓటుకు నోటు కేసులో ఒకరినొకరు ఎలా రక్షించుకున్నారో, ఇప్పుడు కాళేశ్వరం అవినీతి విషయంలోనూ అదే చేస్తున్నారు” అని ధ్వజమెత్తారు.

**మార్పు బిజెపితోనే సాధ్యం..**

ప్రజల కోసమే పనిచేసే ఏకైక పార్టీ బిజెపి అని రాంచందర్ రావు అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఆడుతున్న డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని, నిన్నటి సభల వల్ల రాజకీయంగా ఎలాంటి ప్రభావం ఉండదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, అది కేవలం బిజెపితోనే సాధ్యమని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# 21వ శతాబ్దపు ‘ధనానందుడు’ కాంగ్రెస్సే!

- ఎంపీ సంబిత్ పాత్ర సంచలన వ్యాఖ్యలు
- దక్షిణ భారత్‌లో సీట్లు తగ్గవు.. 129 నుండి 195కి పెరుగుతాయి
- రేవంత్ సర్కార్ గ్యారెంటీలు కేవలం కాగితాలకే పరిమితం
- నల్లగొండలో ‘మహిళా జన్ ఆక్రోశ సభ’



**బలగం టీవి, నల్గొండ**

దశాబ్దాల కాలంగా మహిళా రిజర్వేషన్లను అటకెక్కించి, నారీ శక్తి ఎదుగుదలను అడ్డుకున్న కాంగ్రెస్ ఆధునిక కాలపు “ధనానంద వంశం” అని బిజెపి జాతీయ అధికార ప్రతినిధి, ఎంపీ సంబిత్ పాత్ర విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ గారు ‘నారీ శక్తి వందన్ అధినియం’ ద్వారా చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే చారిత్రాత్మక బిల్లును తీసుకువస్తే.. కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ వంటి పార్టీలు మహిళా లోకానికి ద్రోహం చేశాయని మండిపడ్డారు. కాంగ్రెస్, ఎస్పీ, టీఎంసీ వంటి కుటుంబ పార్టీలలో సామాన్య మహిళలకు గౌరవం ఉండదని, కేవలం తమ వారసుల ఎదుగుదల కోసమే అవి పనిచేస్తాయని విమర్శించారు. నల్లగొండలో నిర్వహించిన ‘మహిళా జన్ ఆక్రోశ సభ’లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా రిజర్వేషన్ల వల్ల దక్షిణ భారతదేశానికి నష్టం జరుగుతుందంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారాన్ని గణాంకాలతో సహా తిప్పికొట్టారు.

డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) ద్వారా లోక్‌సభ సీట్ల సంఖ్య పెరుగుతుందని, దీనివల్ల ఏ ఒక్క రాష్ట్రానికీ ప్రాతినిధ్యం తగ్గదని స్పష్టం చేశారు. జనాభా నియంత్రణను పాటించిన దక్షిణ భారత రాష్ట్రాల్లో సీట్లు తగ్గుతాయన్నది కేవలం అపోహ మాత్రమేనని, ఈ వ్యత్యాసాన్ని తొలగించేందుకే 131వ రాజ్యాంగ సవరణ బిల్లు ద్వారా సీట్లను పెంచుతున్నామని వివరించారు. సీట్ల పెంపు తర్వాత దక్షిణ భారత రాష్ట్రాల ప్రాతినిధ్యం ప్రస్తుతం ఉన్న 129 నుండి 195కి పెరుగుతుందని, ముఖ్యంగా తెలంగాణలో 17 నుండి 26 సీట్లకు, ఆంధ్రప్రదేశ్‌లో 25 నుండి 38కి, కర్ణాటకలో 28 నుండి 42కి, తమిళనాడులో 39 నుండి 59కి, కేరళలో 20 నుండి 30కి సీట్లు పెరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. లోక్‌సభలో దక్షిణ భారత్ ప్రాతినిధ్యం 23.76% నుండి 24% కి పెరుగుతుంటే, కేవలం రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ ‘నార్త్–సౌత్’ విభజన సృష్టించేందుకు కుట్ర చేస్తోందని విమర్శించారు.

మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లుపై మూడు రోజుల ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా గారిపై ప్రియాంకా వాద్రా చేసిన వ్యాఖ్యలపై సంబిత్ పాత్ర స్పందించారు. ప్రియాంకా వాద్రా మాటలు నేను విన్నాను. బిజెపి ఇదంతా నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) కోసమే చేస్తోందని ఆమె నవ్వుతూ చెబుతున్నారు. హోం మంత్రి వైపు చూస్తూ.. ఒకవేళ చాణక్యుడు బతికి ఉంటే ఆశ్చర్యపోయేవారని అంటున్నారు. నేను చెబుతున్నాను.. ఒకవేళ ధనానందుడు బతికి ఉంటే, 21వ శతాబ్దంలో, 2026లో కూడా తన నంద వంశం లాంటి పార్టీ నేటికీ ఉందంటే అది కాంగ్రెస్ పార్టీయే అని అనేవాడు. అంతేకాకుండా ఆయన కొనసాగిస్తూ.. “ధనానందుడి అవినీతి వంశం ఎలా ఉండేదో, నేటి కాంగ్రెస్ కూడా అలాగే ఉంది. తనలాంటి అవినీతి కాంగ్రెస్ ఉందని, తనలాంటి రాహుల్ గాంధీ ఉన్నారని ధనానందుడు అనేవాడు. అందుకే చాణక్యుడు మళ్ళీ వచ్చాడు. ఎందుకంటే ధనానందుడు మళ్ళీ పుట్టాడు. ఎప్పుడెప్పుడు ధనానందులు వస్తారో, అప్పుడల్లా చాణక్యులు వస్తారు. ధనానందుడిని తొలగించడానికి చాణక్యుడు రావడం అవసరం. చాణక్యుడు ఎప్పుడూ దేశహితం తప్ప మరోటి ఆలోచించలేదు. అందుకే ప్రియాంక గారు.. ఈ గాంధీ వంశం అనే ధనానంద వంశం ఉన్నంత కాలం చాణక్యుడు వస్తూనే ఉంటాడని సంబిత్ పాత్ర చురకలు అంటించారు.

తెలంగాణలో కాంగ్రెస్ గ్యారెంటీలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని సంబిత్ పాత్ర మండిపడ్డారు. మహాలక్ష్మి కింద రూ.2500 చొప్పున నగదు, కళ్యాణమస్తు కింద పెళ్లైన ఆడబిడ్డలకు తులం బంగారం, 18 ఏళ్లు నిండిన విద్యార్థినులకు ఉచిత స్కూటీలు, వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు పెన్షన్ పెంపు.. ఇలా ఏ ఒక్క హామీని కూడా అమలు చేయకుండా మహిళలను కాంగ్రెస్ వంచించిందని ఫైరయ్యారు. ప్రధాని నరేంద్ర మోదీ గారి పాలనలో దేశంలో ప్రతి ఇంటికి శౌచాలయాలు, తాగునీరు అందుతుంటే.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు కేవలం మోసం, మోసం, మోసం మాత్రమే చేస్తోందని ఎద్దేవా చేశారు.

1990లో రాజీవ్ గాంధీ గారు స్వయంగా ఓబీసీ రిజర్వేషన్లను వ్యతిరేకించిన చరిత్రను గుర్తుచేస్తూ, కాంగ్రెస్‌ది మొదటినుంచీ ఓబీసీ వ్యతిరేక మనస్తత్వమని పేర్కొన్నారు. నల్లగొండ జిల్లాలో అధికార కాంగ్రెస్ నాయకుల ప్రమేయంతో రైస్ మిల్ వ్యాపారంలో కోట్ల రూపాయల అవినీతికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిని తప్పుబడుతూ.. “లక్ష కోట్ల అవినీతిపై సీబీఐ విచారణ అని చెప్పి, ఇప్పుడు కేవలం రూ.9000 కోట్ల అంశాలనే ఎందుకు ఇచ్చారు? మిగిలిన వేల కోట్లపై కమిషన్లు తీసుకున్నారా? అని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ మహిళా వ్యతిరేక వైఖరికి తెలంగాణ ప్రజలు త్వరలోనే తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. ఈ మహిళా జన్ ఆక్రోశ సభ’లో బిజెపి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి గారు, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాహుల్ సరిదెన గారు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే కంకణాల నివేదిత గారు, విజయలక్ష్మి గారు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కాసమ్మ గారు, తార గారు, దాసోజు అరుణ గారు, తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# 26 వేల వేతనం ఇవ్వాల్సిందే.. లేదంటే సమ్మె తప్పదు!




- కోఠిలో కదంతొక్కిన ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులు
- డీఎంఈ, టీవీవీపీ కార్యాలయాల ముట్టడిలిలి
- ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళన
- అదనపు సెలవులు, బోనస్ చెల్లించాలని డిమాండ్

**బలగం టీవి, హైదరాబాద్**

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న పారిశుధ్య, సెక్యూరిటీ, పేషెంట్ కేర్ కార్మికుల కనీస వేతనాన్ని రూ.26 వేలకు పెంచాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త సమ్మెకు దిగుతామని ఏఐటీయూసీ (ఆక్మీఖజ) రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి. యూసుఫ్ హెచ్చరించారు. తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం కోఠిలోని డీఎంఈ (ఇవీజు), టీవీవీపీ (ంఎఖా) కార్యాలయాలను కార్మికులు ముట్టడించారు.

రాష్ట్రంలోని వివిధ జిల్లాలు, ఏరియా ఆసుపత్రుల నుంచి తరలివచ్చిన వందలాది మంది కార్మికులు ఎర్రటి ఎండలో గంటల తరబడి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.డి. యూసుఫ్ మాట్లాడుతూ.. కనీస వేతన బోర్డు ఏడాది క్రితమే సిఫారసులు చేసినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ ఇప్పటివరకు ఒక్కసారి కూడా సమావేశం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం. నరసింహ మాట్లాడుతూ.. జీవో నంబర్ 60 పేరుతో అధికారులు కార్మికులను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. లోపభూయిష్టమైన విధానాల వల్ల కార్మికుల కష్టం కాంట్రాక్టర్ల జేబుల్లోకి వెళ్తోందని ఆరోపించారు.

ప్రధాన డిమాండ్లు

కనీస వేతనం రూ. 26,000 కు పెంచాలి.

ఏజెన్సీ విధానం రద్దు చేసి కార్పొరేషన్ ద్వారా వేతనాలు అందించాలి.

జాతీయ, పండుగ మరియు ఆర్జిత సెలవులు కల్పించాలి.

ఏడాదికి ఒక నెల వేతనం బోనస్‌గా చెల్లించాలి.

ఆందోళన ఉధృతం కావడంతో పోలీసులు జోక్యం చేసుకుని కొద్దిమంది నాయకులను అధికారుల వద్దకు తీసుకెళ్లారు. డీఎంఈ డాక్టర్ నరేంద్ర కుమార్, టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్‌లను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కార్మికులు అందజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే విధులను బహిష్కరించి సమ్మెకు వెళ్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు లక్ష్మీబాయి, హసీనా బేగం, ఓమయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోనేరు ఆక్రమణలతో పాటు పూడికను తొలగించిన హైడ్రా

**బలగం టీవి, హైదరాబాద్**

అనేక ఆలయాలకు కొలువై ఉన్న జగద్గిరిగుట్ట ఉన్న కోనేరు(గుండం) కబ్జాకు గురౌతోందని.. కాపాడాలని అక్కడి గోవిందరాజుల స్వామి ఆలయ పూజారి నరహరి రోధిస్తూ వేడుకున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరలైన సంగతి తెలిసిందే. ఈ వీడియోను చూసి క్షేత్రస్థాయిలో పరిశీలించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కోనేరు పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ మేరకు మంగళవారం కోనేరు ఆక్రమణలను హైడ్రా తొలగించింది. అందులో పేరకుపోయిన పూడికను తరలించింది. దాదాపు 26 ట్రక్కుల వరకూ ఉన్న నిర్మాణ వ్యర్థాలు, చెత్త, చెదారాన్ని తొలగించి కోనేరుకు కొత్త కళను అందించింది. ఒక ఎకరా వరకూ ఉన్న కోనేరును మట్టితో నింపింది. దాంతో పార్కింగ్ కోసం అక్కడి వారు వినియోగించుకుంటున్నారు. ఇలా మొత్తం కోనేరునే కబ్జా చేయాలనుకునే ప్రయత్నాలకు హైడ్రా చెక్ పెట్టింది. ఆ కోనేరు పునరుద్ధరణ కార్యక్రమాన్ని కూడా చేపట్టింది. దీంతో స్థానికులతో పాటు ఆలయ భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. కబ్జాలను నియంత్రించడంలో హైడ్రా చొరవను అభినందించారు.



ఫలించిన 22 ఏండ్ల పోరాటం

22 ఏండ్ల పోరాటం ఫలించిందని గోవిందరాజుల స్వామి ఆలయ పూజారి నరహరి ఆనందం వ్యక్తం చేశారు. కోనేరును చూడకుండానే జీవితం అంతమౌతుందేమోనని ఆందోళన చెందానని, ఇప్పుడు హైడ్రా రూపంలో ఆ భగవంతుడే కోనేరు పరిరక్షణకు చర్యలు తీసుకున్నారన్నారు. హైడ్రాను ఏర్పాటు చేసిన ప్రభుత్వానికి, కబ్జాలను తొలగించిన హైడ్రా అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, హనుమాన్ ఆలయం, జగద్గిరిగుట్ట గోవిందరాజుల స్వామి ఆలయం, పోచమ్మ టెంపుల్, శ్రీ వాసవి కనకపరమేశ్వరి ఆలయం, శ్రీ నల్ల పోచమ్మ ఆలయం, శివాలయం, పరశు రామాలయం, అయ్యప్పస్వామి ఆలయం ఇలా ఉన్న గుడులు జగద్గిరి గుట్ట నగర ప్రజలందరికీ సుపరిచితమే. ఇలాంటి చరిత్ర ఉన్న ఆలయ భూములను, కోనేరును కాపాడం ఎంతో శుభ పరిణామన్నారు. వర్షాలు పడినప్పుడు గుట్టపైనుంచి వచ్చే నీరు అందులో చేరుతుందని, బోర్లు వేసి అయినా నీటితో కోనేరును నింపుతామని పూజారి చెప్పారు.



# రైతులను రూ.250 కోట్లు మోసం!

- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు బాధితులకు శఠగోపం
- రైతులను ముంచేసిన ఘరానా మోసం
- వడ్డీ ఆశచూపి నష్టపరిహారం డబ్బులు కాజేసిన నిందితులు
- హైదరాబాద్‌లో నిందితుడి ఇంటి ముందు బాధితుల బైఠాయింపు

**బలగం టీవి, హైదరాబాద్**

పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కింద భూములు కోల్పోయిన నాగర్‌కర్నూల్ జిల్లా రైతులు మంగళవారం కుషాయిగూడలోని సుభాష్ నగర్ కాల నీలో ఆందోళనకు దిగారు. తమ నష్టపరిహారంలో రూ.250 కోట్ల మోసం జరిగిందని ఆరోపిస్తూ నింది తుడి ఇంటిముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశా రు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రభా విత ప్రాంతాలకు చెందిన రైతులు భారీ ఆర్థిక మోసా నికి గురయ్యారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ‘ఓం శ్రీ సాయిరాం ఫైనాన్స్’ పేరిట కొందరు వ్యక్తులు తక్కువ ధరలో భూములు ఇప్పిస్తామని, అధిక వడ్డీ ఇస్తామని నమ్మబలికి సుమారు 25 గ్రామాలకు చెందిన 2500 మందికి పైగా రైతుల నుంచి దాదాపు రు.250 కోట్ల నష్టపరిహారం మొత్తాన్ని దోచుకున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంలో ఇట్యాల సాయిబాబా ప్రధాన నిందితుడిగా ఉండగా, ఇట్యాల ధనుంజయ్ గుప్తా, బాలీశ్వర్, తుకారాం, నాగం కరుణాకర్ రెడ్డి, నాగం బుచ్చిరెడ్డి, రెవెల్లి జానకిరామ్ రెడ్డి, తాడురి శ్రీనివాస్ తదితరులు భాగస్వాములని పేర్కొన్నారు. మోసం జరిగినట్లు తెలుసుకున్న రైతులు హైకోర్టును ఆశ్రయించగా, నిందితుల ఆస్తుల జప్తుకు ఆదేశాలు జారీ అయినట్లు సమాచారం. ఇదిలా ఉండగా, కుషాయిగూడ సుభాష్‌నగర్‌లో నివసిస్తున్న నిందితుడు ధనుంజయ్ గుప్తా ఇంటిముందు సుమారు 300 మంది రైతులు మంగళవారం బైఠాయించి న్యాయం కోరారు. ఈ సందర్భంగా రైతులకు మద్దతుగా నిలిచిన పాశం యాదగిరి మాట్లాడుతూ.. భూములు కోల్పోయిన రైతులకు చట్టబద్ధంగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులను తక్షణమే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంత పెద్ద మోసం జరిగినా ప్రభుత్వం, పోలీసులు స్పందించకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని రైతులు స్పష్టం చేశారు.

# బ్యాంకింగ్ వ్యవస్థలో సమూల ప్రక్షాళన అవసరం

- సైబర్ ముఠాలకు వరంగా మారుతున్న మ్యూల్ ఖాతాలు
- ఆర్బీఐ గవర్నర్‌కు హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ కీలక లేఖ

**బలగం టీవి, హైదరాబాద్**




దేశంలో ముఠాగా ఏర్పడి విరుచుకుపడుతున్న సైబర్ నేరగాళ్లను అరికట్టాలంటే బ్యాంకింగ్ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావడం అత్యవసరమని హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ వీసీ సజ్జనర్ స్పష్టం చేశారు. అమాయకుల పేర్లతో సృష్టిస్తున్న ‘మ్యూల్ అకౌంట్స్’ ప్రస్తుతం సైబర్ మోసాలకు కేంద్ర బిందువుగా మారాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నగర పోలీసులు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ‘ఆపరేషన్ ఆక్టోపస్’ దర్యాప్తులో వెలుగుచూసిన సంచలన వాస్తవాలతో పాటు బ్యాంకింగ్ వ్యవస్థలోని లోపాలను వివరిస్తూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రాకు మంగళవారం సీపీ లేఖ రాశారు. ముఖ్యంగా బ్యాంక్ ఖాతాలను ఓపెన్ చేయడంలో కేవైసీ ధ్రువీకరణలో జరుగుతున్న నిర్లక్ష్యాన్ని ఆయన ప్రస్తావించారు. బ్రాంచ్ స్థాయి అధికారుల జవాబుదారీతనాన్ని ఫిక్స్ చేస్తూ అన్ని వాణిజ్య బ్యాంకులకు కఠిన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఆర్బీఐ జారీ చేసిన కేవైసీ మార్గదర్శకాలు క్షేత్రస్థాయిలో అమలవుతున్నాయో లేదో తెలుసుకోవడానికి తక్షణమే ‘సిస్టమిక్ ఆడిట్’ నిర్వహించాలని సూచించారు. ప్రజల సొమ్ముకు రక్షణగా ఉండాల్సిన బ్యాంక్ సిబ్బందే సైబర్ నేరగాళ్లతో చేతులు కలుపుతున్నారని పేర్కొన్నారు. మహారాష్ట్రలోని నాసిక్ ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్‌లో జరిగిన ఉదంతాన్ని ఉదాహరణగా ప్రస్తావించారు. కమీషన్ల కోసం ఒక కేవైసీ వెరిఫైయర్ తన తోటి ఉద్యోగి లాగిన్ వివరాలను అక్రమంగా వాడుకుని మ్యూల్ అకౌంట్లు సృష్టించడం భద్రతా వైఫల్యానికి పరాకాష్ట అని పేర్కొన్నారు. ఆర్బీఐ నిర్దేశించిన కేవైసీ నిబంధనలను బ్యాంకులు తుంగలో తొక్కుతున్నాయని, అసంపూర్ణమైన, నకిలీ, సరైన ధ్రువీకరణ లేని పత్రాలతో ఇష్టారీతిన ఖాతాలు తెరుస్తున్నాయని తెలిపారు. సైబర్ నేరాలకు సహకరించి అరెస్టయిన లేదా ఛార్జిషీట్ నమోదైన బ్యాంకు అధికారుల వివరాలను ఆర్బీఐకి నివేదించి, వారిని శాశ్వతంగా ‘బ్లాక్ లిస్ట్’లో పెడితే మ్యూల్ అకౌంట్స్‌కు అడ్డుకట్ట పడుతుందన్నారు. మ్యూల్ అకౌంట్ల వ్యవహారాన్ని ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు ఆర్బీఐ ప్రతినిధులు, బ్యాంక్ అధికారులు, హైదరాబాద్ సిటీ పోలీసులతో కూడిన జాయింట్ వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా ‘గోల్డెన్ అవర్’లో 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయాలని లేదా www.cyber-crime.gov.in లో ఫిర్యాదు చేయాలని సీపీ సూచించారు.



# చర్లపల్లిలో కార్మికుల నిరసన

**బలగం టీవి, హైదరాబాద్**

చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతంలోని హైటెక్ ఇండియా ప్రయివేటు లిమిటెడ్ కార్మికులు మంగళవారం నిరసన చేపట్టారు. ఐఎఫ్టియు పిలుపు మేరకు దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా తమ డిమాండ్లను వినిపించారు. లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ.30 వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు ఆందోళనకు దిగారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, ఫిక్స్‌డ్ టర్మ్ ఉద్యోగులను శాశ్వత కార్మికులుగా గుర్తించాలని వారు కోరారు. కార్మిక హక్కులను పరిరక్షించాలని, జీవన వ్యయాలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని నినాదా లు చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.శివబాబు, హైటెక్ ఎంప్లాయిస్ యూనియన్ ఉపాధ్యక్షుడు సిహెచ్ శ్రీనివాస్, నాయకులు సంతోష్, వర్మ, రంగనాయకులు, సరిత, వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## “సేవ్ వాటర్ వాలంటీర్”

**బలగం టీవి, హైదరాబాద్**

జలమండలి నీటి వృథాను తగ్గించడంతోపాటు నగరవాసులు బాధ్యతగా నీటి వినియోగాన్ని ప్రోత్సహించేందుకు జలమండలి “సేవ్ వాటర్ వాలంటీర్” కార్యక్రమాన్ని ప్రారంభించింది. హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ వెబ్‌సైట్ ద్వారా వాలంటీర్ల ఆన్‌లైన్‌లో వివరాలను నమోదు చేసుకోవచ్చు. నీటి వృథాను ఫోటోతోసహా సంఘటనలను నివేదించేందుకు మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు విధించే అవకాశం ఉంటుంది. ఈ యాప్‌లో నమోదు చేసుకునేందుకు మీ పేరు, చిరునామా, మొబైల్ నెంబర్, ఫోటోగ్రాఫ్‌తోపాటు చెల్లుబాటు అయ్యే ఫోటో ఐడీ ప్రూఫ్‌ను దరఖాస్తుతో సమర్పించాల్సి ఉంటుంది. సమర్పించిన దరఖాస్తులను జలమండలి అధికారులు పరిశీలించి, అర్హులైన వాలంటీర్లను ఎంపిక చేసి కార్యక్రమంలో చేర్చుతుంది. ఆ తర్వాత ఎంపిక చేసిన వాలంటీర్లకు ప్రత్యేక మొబైల్ అప్లికేషన్ యాక్సెస్ ఇవ్వబడుతుంది. వారు నీటి వథా సంఘటనలను ఫోటో ఆధారాలతో అప్లోడ్ చేయవచ్చు. ఫిర్యాదులను ఓటీపీ ద్వారా అధికారులు ధ్రువీకరిస్తారు. ధ్రువీకరించిన ఫిర్యాదులపై జలమండలి అధికారులు సమీక్ష చేసి అవసరమైన చర్యలు తీసుకుంటారు.

**జరిమానాలు.. ప్రోత్సాహకాలు**

- ధ్రువీకరించిన ఫిర్యాదులు సంబంధిత వినియోగదారుడి క్యాన్‌కు అనుసంధానం చేసి లెడ్జర్‌లో నమోదు చేస్తారు.
- తగిన జరిమానాలు విధిస్తారు. ఆ వివరాలను సంబంధిత వినియోగదారుడికి సమాచారం అందిస్తారు.
- చురుకుగా పాల్గొనే వాలంటీర్లకు ప్రోత్సాహకాలు అందిస్తారు.
- హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ అధికారిక వెబ్‌సైట్ (www.hyderabadwater.gov.in) లోని Quick Links విభాగంలో SAVE WATER Volunteer Registration– లింక్ అందుబాటులోకి వస్తుంది.

**నీటి సంరక్షణలో భాగస్వాములు కండి : ఎండీ**

ఈ కార్యక్రమంలో పౌరులు చురుకుగా పాల్గొని నీటి సంరక్షణలో భాగస్వాములు కావాలని, నీటి భద్రతతో కూడిన హైదరాబాద్ నిర్మాణానికి తోడ్పడాలని జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి కోరారు. ఈ యాప్ ద్వారా నీటి నల్లాలకు మోటార్లను బిగించినా, తాగడానికి కాకుండా ఫ్లోర్లు కడగడం, వాహనాలు శుభ్రం చేయడం, గార్డెనింగ్, ఓవర్ హెడ్ ట్యాంక్ నుంచి ఓవర్ ఫ్లో, నిర్మాణ పనుల కోసం నీటిని వధా చేస్తే జరిమానా విధించడానికి ఈ యాప్ ని రూపొందించామని తెలిపారు. వాలంటీర్ ఆ ప్రాంతాల్లో ఇల్లీగల్ మోటార్లను బిగించి అక్రమంగా నీటిని తోడుతున్న వారిని, నీటి వధా చేస్తున్న వినియోగదారులను గుర్తించి ఫోటో తో సహా యాప్ లో అప్లోడ్ చేయడంతో జరిమానా వేయడంతోపాటు సదరు వినియోగదారుడి కనెక్షన్ అకౌంట్ కు పెనాల్టీ జమ అవుతుందన్నారు.

# బాధ్యతాయుతంగా జనగణన పూర్తి చేయాలి..

- జిల్లా కలెక్టర్, డిస్ట్రిక్ట్ అండ్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

జనగణన-2027ను సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లు బాధ్యతాయుతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, డిస్ట్రిక్ట్ అండ్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జనగణన 2027 లో భాగంగా హౌస్ లిస్టింగ్ బ్లాక్స్, సెన్సస్ మానిటరింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్ డిజిటల్ విధానం, స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) పై సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆఖరి రోజు శిక్షణ కొనసాగుతుండగా, మంగళవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. జన గణనకు సంబంధించిన కిట్లను సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. మొదటి దశలో మే 11 వ తేదీ నుంచి జూన్ 09 వ తేదీ వరకు ఇండ్ల గణన నిర్వహిస్తారని, రెండో దశ ఫిబ్రవరి 2027 లో వ్యక్తుల వారిగా సమాచారం సేకరిస్తారని అధికారులు తెలిపారు. ప్రతి కుటుంబం వివరాలు పక్కాగా సేకరించి.. నమోదు చేయాలని ఆదేశించారు. అందరి వివరాలు గోప్యంగా ఉంచాలని స్పష్టం చేశారు.ఎండాకాలం నేపథ్యంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీటి బాటిల్ వెంట తీసుకువెళ్లాలని సూచించారు. ఈ నెల 26 వ తేదీన స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా చేసుకోవాలని ఆదేశించారు. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని బాధ్యతల నిర్వహణలో ఎంతో కీలకమని, వివరాలు పక్కాగా సేకరించి నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి, ఛార్జ్ అధికారులు మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, మహేష్ కుమార్, ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

## నీటి సరఫరాలో ఇబ్బందులు రావద్దు..

- కలెక్టర్ గరిమ అగ్రవాల్



**బలగం టీవీ, వేములవాడ:**

వేసవి కాలం నేపథ్యంలో జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామాల పరిధిలో మిషన్ భగీరథ నీరు సరఫరాలో ఇబ్బందులు రాకుండా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ మండలం అగ్రహారం సమీపంలోని మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్, వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్, నీటి శుద్ధి, సరఫరా, రుద్రవరం లోని ఇన్ టెక్ వెల్ ను క్షేత్రస్థాయిలో మంగళవారం కలెక్టర్ పరిశీలించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రస్తుత వేసవి ఉన్నందున ప్రతి ఇంటికి నల్ల నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోజు నీటి శుద్ధి కేంద్రాల నుంచి నీరు సరఫరా జరిగేలా మిషన్ భగీరథ ఇంజనీర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యంత్రాల మరమ్మత్తు ఉంటే త్వరితగతిన చేయించి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. నీటి పారుదల, మిషన్ భగీరథ అధికారులు సమన్వయంతో ప్రాజెక్ట్ లలో నీటి మట్టాన్ని పరిశీలిస్తూ.. ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ కార్య నిర్వా హక ఇంజనీర్లు అన్వర్, సుమలత, డీఈ రాము తదితరులు పాల్గొన్నారు.




## బోయినపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.

- గ్రామాల్లో సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలి : ఎస్పీ

**బలగం టీవీ, బోయినపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆకస్మికంగా మంగళవారం రోజున తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసుల వివరాలు, రికార్డులను సమగ్రంగా పరిశీలించి,కేసుల దర్యాప్తులో ఎటువంటి అలసత్వం ప్రదర్శించకుండా,పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి, చట్టపరంగా నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలని ఆదేశించారు.

పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లపై,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై నిఘాను కఠినతరం చేయాలని, శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ సమగ్ర భద్రతను పరిరక్షించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా అధికారులు గ్రామాలను నిరంతరం సందర్శిస్తూ ప్రజలతో మమేకమై సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. తెలియని కాల్స్, మెసేజ్‌లు, లింకులు, ఓటీపీ లను ఎవరితోనూ పంచుకోవద్దని ప్రజలకు తెలియజేయాలని సూచించారు.

రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తు రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని, వాహనదారులుకు హెల్మెట్ , సిట్‌బెల్ట్ వినియోగం,మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే అనర్ధాలు,మైనర్ డ్రైవింగ్ లపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రజలకు నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజలను, వ్యాపారస్తులను, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. స్టేషన్ పరిధిలో గంజాయి,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు అరికట్టేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్పీ వెంట డిఎస్పీ శ్రీనివాసులు, సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ రమాకాంత్, సిబ్బంది ఉన్నారు.



## వేములవాడలో మహారాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ప్రత్యేక పూజలు..

**బలగం టీవీ, వేములవాడ:**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో మహారాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ శ్రీ వివేక్ లక్ష్మీకాంత్ భీమన్వార్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు అర్చకులు, వేద పండితులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. పూజల అనంతరం స్వామివారి మండపంలో అర్చకులు వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా స్వామివారి శేష వస్త్రం, లడ్డూ, తీర్థ ప్రసాదాలను అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పరిసరాలు భక్తిశ్రద్ధలతో నిండిపోయాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు.



## నిత్య అన్న ప్రసాదం సత్రానికి రూ.50,000 విరాళం అందజేత..

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి భక్తులు విరాళాలు సమర్పిస్తూ తమ భక్తిని చాటుకుంటున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ సోమాజిగూడకు చెందిన గన్ కోట రామకృష్ణయ్య--విమల దంపతులు నిత్య అన్న ప్రసాదం సత్రం కోసం రూ.50,000 విరాళాన్ని అందజేశారు. ఈ విరాళాన్ని డిఈ గారి రఘునందన్ ద్వారా ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ కి భక్తిశ్రద్ధలతో సమర్పించారు. ఆలయ అధికారులు దాతలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారి కుటుంబానికి శ్రీ స్వామివారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.

## వేములవాడలో సినీనటి పూనమ్ కౌర్ ప్రత్యేక పూజలు

**బలగం టీవీ, వేములవాడ:**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో భక్తి వాతావరణం నెలకొంది. ప్రముఖ సినీనటి పూనమ్ కౌర్ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె స్వామివారికి కోడె మొక్కులు చెల్లించి తన భక్తిని చాటుకున్నారు. అనంతరం ఆలయ మండపంలో అర్చకులు, వేద పండితులు ఆమెకు ఆశీర్వచనం అందజేసి, స్వామివారి తీర్థప్రసాదాలను అందించారు.



## మహర్షి పాఠశాలకు నేషనల్ అవార్డు..

- లీడ్ ప్రొపెల్ బోధనకు గ్లోబల్ గుర్తింపు

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మహర్షి పాఠశాల జాతీయ స్థాయిలో సత్తా చాటింది. ఈ విద్యా సంవత్సరం నర్సరీ నుండి రెండో తరగతి వరకు ప్రయోగాత్మకంగా అమలు చేసిన 'లీడ్ ప్రొపెల్ సిరీస్' విద్యా విధానం ఆశించిన దానికంటే మిన్నగా అద్భుత ఫలితాలను ఇవ్వడంతో పాఠశాలను ప్రతిష్టాత్మకమైన జాతీయ అవార్డు వరించింది. కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా ప్రవేశపెట్టిన ఈ నూతన పద్ధతికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం గమనార్హం. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బూర శ్రీనివాస్ మరియు ప్రిన్సిపల్ శ్వేత మాట్లాడుతూ.. ఈ అరుదైన ఘనత వెనుక ఉపాధ్యాయుల నిరంతర శ్రమ, విద్యార్థుల పట్టుదల మరియు తల్లిదండ్రుల అపారమైన విశ్వాసం దాగి ఉన్నాయని అన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం తాము వేసిన ప్రతి అడుగులో అండగా నిలిచిన తల్లిదండ్రులకే ఈ అవార్డును అంకితం ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో మరిన్ని వినూత్న విద్యా పద్ధతులతో విద్యార్థులను ప్రపంచ స్థాయి పోటీకి సిద్ధం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. మహర్షి పాఠశాల సాధించిన ఈ విజయం పట్ల పట్టణ ప్రముఖులు, విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# విద్యార్థుల్లో సృజనాత్మక వెలికితీతకే పోటీలు..

- పకడ్బందీగా సంక్షేమ వారోత్సవాలు అమలు
- కలెక్టర్ గరిమ అగ్రవాల్

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామని, విద్యార్థులు తరగతి పుస్తకాలతో పాటు దిన పత్రికలు, కథల పుస్తకాలు చదవాలని,ఆటలు లేదా ఏదైనా ఒక రంగంలో బాగా సాధన చేసి.. రాణించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సంక్షేమ వారోత్సవాల కింద తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి టీజీఎస్ డబ్ల్యూఆర్ఎస్ పీఎం శ్రీ విద్యాలయంలో విద్యార్థులకు క్విజ్, డిబేట్, చిత్రలేఖనం తదితర పోటీలు మంగళవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ముందుగా విద్యార్థుల పాటలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి.. అభినందించారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని ప్రారంభించారని, జూన్ 12 వ తేదీ వరకు 10 శాఖల ఆద్వర్యంలో వివిధ కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసిందని అన్నారు. ఈ నెల 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకు సంక్షేమ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని అన్నారు. గ్రామాలు, మున్సిపాలిటీల్లో పారిశుధ్య పనులు, వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో ఆరుగురు ప్రత్యేక వైద్య నిపుణులతో వైద్య పరీక్షలు, రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, అవగాహన కల్పించామని, రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు అమలు, గ్రామ రోడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేశామని, డ్రైవర్లకు కంటి వైద్య పరీక్షలు, ప్రథమ చికిత్సపై అవగాహన కల్పించామని అన్నారు. సంక్షేమ వారోత్సవాల సందర్భంగా జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాల్లో కిచెన్, స్కూల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించామని అన్నారు. టాలెంట్ హంట్ లో భాగంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి.. వారిలోని ప్రతిభను వెలికితీసేందుకు ఉపయోగపడుతుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం డైట్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచిందని, అన్ని విద్యాలయాల్లో కామన్ డైట్ మెనూ అమలు చేస్తుందని అన్నారు.

విద్యార్థులు పరిసరాల పై అవగాహన ఉండాలని, సోషల్ మీడియా కు దూరంగా ఉండాలని,విలువైన సమయం వృథా చేయవద్దని వివరించారు. విద్యార్థులు అందరూ ఏ నేపథ్యం నుంచి వచ్చినా కూడా కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని, మంచి స్థానాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, జిల్లా పంచాయతీ అధికారి షరీఫుద్దిన్, గురుకులాల డీసీఓ థెరిస్సా, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, సర్పంచ్ సిలివేరి లావణ్య, ప్రిన్సిపాల్ బీ పద్మ తదితరులు పాల్గొన్నారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి..

- అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

**బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట:**

రైతులు ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సూచించారు. ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలో ఐకేపీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మంగళవారం ప్రారంభించారు. ధాన్యం కుప్పలు, తేమ శాతం పరిశీలించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. రైస్ మిల్లర్లు ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దించుకొని ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, తహసీల్దార్ సుజాత తదితరులు పాల్గొన్నారు.



## సగర భగీరథ మహర్షి జయంతి విజయవంతం చేయాలి

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

సగర భగీరథ మహర్షి జయంతి వేడుకలను విజయవంతం చేయాలని సగర సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్ సగర పిలుపునిచ్చారు. ఈ మేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ చిత్రామిశ్రాను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 23న నిర్వహించనున్న జయంతి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఆనందదాయకమన్నారు. కరీంనగర్ జిల్లా కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించనున్న కార్యక్రమానికి సగర బంధువులతో పాటు అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జయంతి సందర్భంగా కుల బంధువులు, సామాజిక సేవా కార్యకర్తలు, బహుజనులను సత్కరించాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో వాల్‌పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించి ప్రచారం నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్ కిరణ్, సగర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టరాజు సగర, జిల్లా కోశాధికారి కాటిపెల్లి కుమారస్వామి సగర, జిల్లా, రాష్ట్ర నాయకులు, గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు, సగర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్లలో అంబేద్కర్ జయంతి వారోత్సవాల సందర్భంగా సమావేశం..



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వారోత్సవాల సందర్భంగా సోమవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా ఇంచార్జ్ గంగాడి మోహన్ రెడ్డి హాజరయ్యారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథి గంగాడి మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడని కొనియాడారు. అంబేద్కర్ గారిపై కాంగ్రెస్ పార్టీ అనుసరించిన వైఖరిపై విమర్శలు చేస్తూ, ఆయనను రాజకీయంగా అణగదొక్కే ప్రయత్నాలు జరిగాయని పేర్కొన్నారు. అంబేద్కర్ ప్రతిపాదించిన సంస్కరణలకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని, దేశానికి చేసిన సేవలకు సరైన గుర్తింపు ఆలస్యంగా లభించిందని అన్నారు. ఆయన ఆలోచనలను అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందని విమర్శించారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అంబేద్కర్ గారి జ్ఞాపకార్థం దేశవ్యాప్తంగా స్మారక స్థలాల అభివృద్ధి చేపట్టిందని తెలిపారు. నవంబర్ 26ను "రాజ్యాంగ దినోత్సవం"గా ప్రకటించడం ద్వారా రాజ్యాంగానికి గౌరవాన్ని పెంచిందని చెప్పారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

"సబ్కా సాథ్, సబ్కా వికాస్" సిద్ధాంతంతో అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అంబేద్కర్ ఆశయాలు ప్రజల జీవితాల్లో అమలుకావాలని ప్రధాని మోదీ కృషి చేస్తున్నారని అన్నారు. యువత అంబేద్కర్ ఆలోచనలను తెలుసుకుని సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాల అమలుకు కట్టుబడి పనిచేయాలని సంకల్పం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు లింగంపల్లి శంకర్, అల్లాడి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లరపు సంతోష్ రెడ్డి, జిల్లా కోశాధికారి ఆసానీ రామలింగారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రాజాసింగ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణతో పాటు జిల్లా పదాధికారులు, వివిధ మండలాల అధ్యక్షులు, నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# త్రిస్సూర్‌లో ఘోర అగ్ని ప్రమాదం.. 13 మంది మృతి

- బాణాసంచా తయారీ సమయంలో భారీ పేలుడు

**బలగం టీవి, హైదరాబాద్**



కేరళ రాష్ట్రంలోని త్రిస్సూర్‌లో ఘోర అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ప్రసిద్ధ త్రిస్సూర్ పూరం ఉత్సవాల కోసం బాణాసంచా తయారు చేస్తున్న సమయంలో జరిగిన భారీ పేలుడులో 13 మంది ప్రాణాలు కోల్పోయారు. పలువురు తీవ్రంగా గాయపడగా, వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు.

ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వెంటనే సహాయక చర్యలను పర్యవేక్షించాలని త్రిస్సూర్ ఎంపీ, కేంద్ర పర్యాటక శాఖ సహాయ మంత్రి సురేశ్ గోపిని ఆదేశించారు. ప్రధాని ఆదేశాల మేరకు ఢిల్లీ నుంచి హుటాహుటిన బయల్దేరిన సురేశ్ గోపి కొచ్చి చేరుకుని, అక్కడి నుంచి రోడ్డు మార్గంలో త్రిస్సూర్‌కు చేరుకోనున్నారు. ఈ విషాద ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని, మాటలు రావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. త్రిస్సూర్‌లోని ముందథిక్కోడు ప్రాంతంలో ఉన్న బాణాసంచా తయారీ యూనిట్‌లో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో యూనిట్‌లో దాదాపు 40 మంది కార్మికులు ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనను ప్రధానమంత్రి కార్యాలయం నిశితంగా పరిశీలిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఏజెన్సీలు సమన్వయంతో సహాయక చర్యలు చేపడుతున్నాయి. ఘటనాస్థలికి చేరుకున్న అనంతరం సురేశ్ గోపి బాధిత కుటుంబాలను పరామర్శించి, పరిస్థితిని సమీక్షించనున్నారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలు, తుది మృతుల సంఖ్యపై అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ కల్పించాలి

**బలగం టీవి, హైదరాబాద్**

తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం విద్యానగర్‌లోని మార్క్స్ భవనంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎం. హన్మేశ్ అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్రంలోని పలు జిల్లాలకు చెందిన నాయకులు పాల్గొన్న ఈ సమావేశంలో కార్మికుల సమస్యలపై విస్తృతంగా చర్చించారు. అరవై సంవత్సరాలు పూర్తి చేసిన భవన నిర్మాణ కార్మికులకు ఎలాంటి సంక్షేమ సౌకర్యాలు లేకపోవడం పట్ల సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. ఇతర వర్గాలకు పెన్షన్ సౌకర్యాలు కల్పిస్తున్న ప్రభుత్వం, నిర్మాణ కార్మికులను నిర్లక్ష్యం చేయడం అన్యాయమని పేర్కొంది. కనీసం కార్మికుల వేతనంలో సగభాగాన్ని పెన్షన్‌గా అందించాలని రాష్ట్ర ప్రభుత్వం, సంక్షేమ బోర్డును డిమాండ్ చేసింది. అలాగే క్లెయిమ్‌ల మంజూరులో ప్రైవేట్ ఏజెన్సీల పాత్రపై తీవ్ర విమర్శలు వ్యక్తం చేశారు. సహజ, ప్రమాద మరణాల క్లెయిమ్‌లలో అవినీతి పెరిగిందని, లంచాలు డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. అందువల్ల ప్రైవేట్ ఏజెన్సీలను తక్షణమే రద్దు చేసి, వారి ఒప్పందాలను పునరుద్ధరించరాదని తీర్మానించారు.

కార్మికులకు నిర్వహిస్తున్న జూజ హెల్త్ టెస్టులు ప్రయోజనం కంటే నష్టమే ఎక్కువగా ఉన్నాయని, వాటిని రద్దు చేసి బదులుగా ఈఎస్ఐ సభ్యత్వం కల్పించి, ఈఎస్ఐ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న అన్ని క్లెయిమ్‌లను వెంటనే పరిష్కరించాలని సంక్షేమ బోర్డు అధికారులను విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అడిషనల్ కమిషనర్ ఆఫ్ లేబర్/బోర్డు కార్యదర్శి గంగాధర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి సాంబశివుడు తదితర నాయకులు పాల్గొన్నారు.



# కాలనీల అభివృద్ధికి ప్రజలు సహకరించాలి

- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

**బలగం టీవి, హైదరాబాద్**

కాలనీల అభివద్ధి కోసం అధికారులకు ప్రజలు సహకారం అందించాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళ వారం రాంగోపాల్ పేట డివిజన్ కళాసిగూడలో వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అభివద్ధి పనులు జరగాలన్నా అధికారులకు స్థానికుల సహకారం తప్పనిసరి అన్నారు. ముందుగా ఓపెన్ నాలా పక్కన రోడ్డు నిర్మాణం కోసం తవ్విన ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా స్థానికులు పలువురు సీవరేజీ వ్యవస్థ సక్రమంగా లేదని, పునరుద్ధరించాలని ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే పనులు పూర్తి చేసిన తర్వాతనే రోడ్డు నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వెంటనే సీవరేజీ లైన్ పనులు చేపట్టేలా ప్రతిపాదనలు సిద్ధం చేసి అందజేయాలని వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా తమకు కలుషితమైన తాగునీరు సరఫరా అవుతున్నదని, అవి తాగి అనారోగ్యానికి గురవుతున్నామని స్థానిక మహిళలు ఎమ్మెల్యేకు వివరించారు. దాంతో కలుషిత నీటి సరఫరాకు గల కారణాలు గుర్తించి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వాటర్ వర్క్స్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఎప్పుడూ వ్యర్థాలు, చెత్తతో ఉండే కమిటీ హాల్ పక్కన మొక్కలు నాటాలని, ఎందుకు నాటలేదని అధికారులను ఎమ్మెల్యే ప్రశ్నించగా, రోడ్డుపై వాహనాలను నిలిపి ఉంచుతున్న కారణంగా పనులు చేయలేకపోతున్నట్టు వివరించారు. దీంతో వాహనాలు తొలగించాలని స్థానిక ప్రజలకు చెప్పగా తమ కాలనీకి చెందినవి కాదని వారు చెప్పారు. స్థానికేతరులు మీ కాలనీలో వాహనాలు నిలపకుండా కాలనీ వాసులు అడ్డుకోవాలని స్పష్టం చేశారు. వాహనాలు తొలగించిన వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేసి మొక్కలను నాటేందుకు చర్యలు తీసుకోవాలని హార్టికల్చర్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశిం చారు. స్ట్రీట్ లైట్‌లు సక్రమంగా వెలగడం లేదని, రాత్రి వేళల్లో ఇబ్బందులకు గురవుతున్నామని ఎమ్మెల్యే దష్టికి ప్రజలు తీసుకువచ్చారు. వెంటనే స్ట్రీట్ లైట్‌ల ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ లు అత్తిలి మల్లికార్జున్ గౌడ్, అత్తిలి అరుణ గౌడ్, జీహెచ్ఎంసీ ఏఈ చంద్రశేఖర్, వాటర్ వర్క్స్ డీజీఎం వెంకట్ రెడ్డి, ఎలెక్ట్రికల్ ఏడీఈ దుర్గాప్రసాద్, హార్టికల్చర్ అధికారి రాజిరెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాయ కులు కిషోర్, ఆంజనేయులు, సతీష్, కోటేశ్వర్ గౌడ్, గణేష్, ప్రకాష్, చంద్రప్రకాష్, అరుణ్ భట్ తదితరులు ఉన్నారు.




# రూ. 29 లక్షల విలువైన హైబ్రిడ్ గంజాయి పట్టివేత

**బలగం టీవి, హైదరాబాద్**



అక్రమంగా హైబ్రిడ్ గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని ముషీరాబాద్ ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి 1.311 కిలోల హైబ్రిడ్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ రామకష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ నామాలగుండు ప్రాంతానికి చెందిన రోషన్ సింగ్ ప్రయివేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. మంగళవారం అతను బైక్‌పై వెళ్తుండగా విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు ఎక్సైజ్ పోలీసులు అతడిని పట్టుకుని విచారించారు. సుమారు రూ.29 లక్షలు విలువైన హైబ్రిడ్ గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్టు పోలీసులు తెలిపారు. నిందితునిపై గతంలోనే కార్ఖానా పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదైనట్టు చెప్పారు.

# కేసీఆర్ పుణ్యం వల్లే రేవంత్ సీఎం

- జగిత్యాల సభ ఘన విజయం
- బీఆర్ఎస్ నేత జీవన్ రెడి
- కాంగ్రెస్ హామీలపై తీవ్ర విమర్శలు

**బలగం టీవి, జగిత్యాల**



కేసీఆర్ పుణ్యం వల్లే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా అయ్యారని బీఆర్ఎస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. జగిత్యాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, కేసీఆర్ నిర్వహించిన సభ గ్రాండ్ సక్సెస్ అయిందని తెలిపారు. మార్పు జరిగితే అది మంచి కోసం జరగాలని అన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రైతుబంధును సీఎం రేవంత్ రెడ్డి మూడుసార్లు ఎగ్గొట్టారని మండిపడ్డారు. మహిళలకు రూ.2500 ఇస్తామని చెప్పి మోసం చేశారని ఆరోపించారు.

విద్యా వ్యవస్థను రేవంత్ ప్రభుత్వం దెబ్బతీసిందని, విద్యాశాఖపై ముఖ్యమంత్రి ఒక్క సమీక్ష కూడా చేయలేదని విమర్శించారు. సీఎం హోదాలో ఉండి చిల్లర మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ సభ విజయాన్ని జీర్ణించుకోలేకనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు.

నిన్నటి బీఆర్ఎస్ సభ తెలంగాణ ఉద్యమాన్ని తలపించిందని, ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. రేవంత్ పోవాలి, కేసీఆర్ రావాలని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, గురుకులాలను నిర్వీర్యం చేశారని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో సీఎం రేవంత్ రెడ్డి వ్యవహారంపై కూడా అభ్యంతరం వ్యక్తం చేశారు.

ఇక నాదెండ్ల భాస్కరరావు అంశంపై మాట్లాడుతూ, అప్పట్లో కాంగ్రెస్ పార్టీ ఆయనకు మద్దతుగా నిలిచిందని గుర్తుచేశారు. తాను కూడా మంత్రి పదవికి రాజీనామా చేసి మద్దతు తెలిపిన విషయాన్ని ప్రస్తావించారు.

ప్రజాపాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను వంచిస్తోందని జీవన్ రెడ్డి ఆరోపించారు. అన్ని వర్గాల వారిని మోసం చేసిన ఘనత రేవంత్ రెడ్డిదే అని అన్నారు.

కేసీఆర్ పుణ్యం వల్లే రేవంత్ రెడ్డి సీఎం అయ్యారని వ్యాఖ్యానించారు. అలాంటి ఆయన్ను పట్టుకుని ఉరితీస్తాను అంటావా అని మండిపడ్డారు. ప్రజాపాలన నెపంతో కాంగ్రెస్ ప్రజలను వంచిస్తుందని అన్నారు.తెలంగాణ సమాచారం కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జీవన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని తెలిపారు. రైతుబంధును ఎగ్గొట్టారని.. గురుకులాలను నిర్వీర్యం చేశారని అన్నారు. రేవంత్ రెడ్డి ఆంధ్రా నాయకులకు తొత్తుగా, ఆంధ్రా నాయకుల చేతిలో కీలుబొమ్మలా మారాడని మండిపడ్డారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి సహకరిస్తున్నారని అన్నారు. 2015లో ఇదే టీడీపీ నుంచి వేం నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీ చేయాలని చూసి, ఓటుకు నోటులో దొరికాడని గుర్తుచేశారు.

నాదెండ్ల భాస్కరరావు అంశం గురించి రేవంత్ రెడ్డి సోయి లేకుండా మాట్లాడుతున్నాడని జీవన్ రెడ్డి మండిపడ్డారు. ఆనాడు నాదెండ్ల భాస్కరరావుకు కాంగ్రెస్ మద్దతుగా నిలిచిందని తెలిపారు. ఎన్టీఆర్ హయాంలో నాదెండ్ల భాస్కరరావును మంత్రి పదవి నుంచి తొలగించినప్పుడు, ఆయనకు మద్దతుగా తాను మంత్రి పదవికి రాజీనామా చేశానని గుర్తుచేశారు. తనను ఎవరూ మంత్రి పదవి నుంచి తొలగించలేదని.. తానే రాజీనామా చేశానని స్పష్టం చేశారు. తాను మాత్రమే కాదని.. ఆ రోజు ఇందిరా గాంధీ, కాంగ్రెస్ పార్టీ మొత్తం నాదెండ్ల భాస్కరరావుకు మద్దతుగా నిలిచిందని తెలిపారు. ఈ విషయం రేవంత్ రెడ్డికి తెలియదని అనుకుంటా అని విమర్శించారు.

# తెలంగాణ తెచ్చినందుకు కేసీఆర్‌ను ఉరి తీయాలా..?

- హామీలు గాలికొదిలేసిన నిన్ను ఎన్నిసార్లు ఉరితీయాలి?
- కేసీఆర్ పెట్టిన భిక్షే నీ సీఎం కుర్చీ
- బీఆర్ఎస్‌లోకి జీవన్ రెడ్డికి సాదర స్వాగతం
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**బలగం టీవి, జగిత్యాల**




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత కొప్పుల ఈశ్వర్ నిప్పులు చెరిగారు. కేసీఆర్‌పై సీఎం చేసిన వ్యాఖ్యలు అత్యంత హేయమని మండిపడ్డారు. శనివారం జగిత్యాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. "మిస్టర్ రేవంత్ రెడ్డి.. నువ్వు రాష్ట్రానికి ముఖ్యమంత్రివా లేక వీధి రౌడీవా?" అని ఘాటుగా ప్రశ్నించారు. 14 ఏళ్ల పాటు అలుపెరుగని పోరాటం చేసి తెలంగాణ సాధించిన వీరుడు కేసీఆర్ అని, ఇవాళ నువ్వు అనుభవిస్తున్న సీఎం సీటు కేసీఆర్ పెట్టిన భిక్షేనని గుర్తుచేశారు.

**కేసీఆర్‌ను ఉరితీయాలా? ఎందుకు?**

నిన్నటి సభలో కేసీఆర్‌ను ఉరితీయాలని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కొప్పుల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ తెచ్చినందుకా? ఎడారిగా ఉన్న గడ్డకు నీళ్లు తెచ్చినందుకా? లేక 24 గంటల కరెంటు ఇచ్చి, 80 లక్షల మంది రైతులకు పెట్టుబడి సాయం అందించినందుకా? ఎందుకు ఉరితీయాలో రేవంత్ సమాధానం చెప్పాలి" అని నిలదీశారు. బుద్ధి ఉన్నవారెవరూ ఇటువంటి చిల్లర మాటలు మాట్లాడరని ధ్వజమెత్తారు.

**హామీలు ఏమాయె.. నిన్ను ఎన్నిసార్లు ఉరితీయాలి?**

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను చెత్తబుట్టలో పడేసిన రేవంత్ రెడ్డిని ఎన్నిసార్లు ఉరితీయాలో ప్రజలే నిర్ణయిస్తారని కొప్పుల ఎద్దేవా చేశారు.

**రూ. 2000 పెన్షన్‌ను రూ. 4000 చేస్తామని ఏమైంది?**

నిరుద్యోగులకు ఇస్తానన్న 2 లక్షల ఉద్యోగాల హామీ ఏమైంది? అబద్దాలు చెప్పి ముఖ్యమంత్రి సీటును దక్కించుకున్న రేవంత్, రైతులను వంచించినందుకు ఆయనే ఉరిశిక్షకు అర్హుడని మండిపడ్డారు.

**బీఆర్ఎస్‌లోకి జీవన్ రెడ్డికి స్వాగతం:**

ఇదే క్రమంలో కాంగ్రెస్ నాయకుడు జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరడాన్ని కొప్పుల ఈశ్వర్ హృదయపూర్వకగా స్వాగతించారు. నిన్న జగిత్యాలలో జరిగిన సభను విజయవంతం చేసిన ప్రతి కార్యకర్తకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అబద్ధపు హామీలతో కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని ఆయన హెచ్చరించారు.

# పోటీ మార్కెట్‌లోనూ ప్రభుత్వ సంస్థలు సత్తా చాటాలి!

- బొగ్గు నాణ్యత, ధర విషయంలో రాజీ పడొద్దు: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- నేషనల్ కోల్ ఎక్స్ఛేంజ్ విధానంపై దేశవ్యాప్త సమీక్ష
- వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న సింగరేణి సీఎండీ బుద్ధప్రకాష్ జ్యోతి
- ఈ ఏడాదే 5 కొత్త ఓపెన్ కాస్ట్ గనులు ప్రారంభించేలా ప్రణాళిక

**బలగం టీవి, హైదరాబాద్**




మారుతున్న బొగ్గు అమ్మకపు విధానాల్లో ప్రభుత్వ రంగ సంస్థలు తమ సత్తా చాటాలని, నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ తక్కువ ధరకే బొగ్గు విక్రయించి మార్కెట్‌లో నిలదొక్కుకోవాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఢిల్లీ నుంచి దేశవ్యాప్త బొగ్గు గనుల పనితీరుపై ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'నేషనల్ కోల్ ఎక్స్ఛేంజ్' ద్వారా వినియోగదారులు తమకు నచ్చిన గ్రేడ్ బొగ్గును ఎంచుకునే అవకాశం ఉంటుందని, అందుకే ప్రభుత్వ సంస్థలు ఉత్పత్తి వ్యయం తగ్గించుకుని నాణ్యతను పెంచుకోవడం అత్యవసరమని సూచించారు.

**సింగరేణి భవిష్యత్తుపై 'పవర్ పాయింట్' ప్రజెంటేషన్:**

హైదరాబాద్ సింగరేణి భవన్ నుండి ఈ సమీక్షలో పాల్గొన్న సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి, సంస్థ భవిష్యత్తు ప్రణాళికలను వివరించారు. ఈ ఏడాది ఐదు కొత్త ఓపెన్ కాస్ట్ (ఉజ) గనులను ప్రారంభించేందుకు అనుమతులు కోరుతున్నట్లు తెలిపారు. వీటిలో..

ఇల్లందులోని జేకే ఓసీ
మణుగూరు ఓపెన్ కాస్ట్ ఎక్స్టెన్షన్
రామగుండం ఓపెన్ కాస్ట్-1 (ఫేజ్ 3)
గోలేటి మరియు ఆర్కే ఓపెన్ కాస్ట్ గనులు ఉన్నాయి.

**అనుమతులపై దృష్టి:**

ఈ కొత్త గనులకు అటవీ, పర్యావరణ శాఖల అనుమతులు అవసరమని సీఎండీ పేర్కొన్నారు. కాంపెన్సేటరీ అఫారెస్టేషన్ (జూా) భూమి లభ్యత తక్కువగా ఉన్నందున, గనులను వేగంగా ప్రారంభించేందుకు సింగరేణికి సీపీఎస్యూ (జూాఖ) హోదా కల్పించాల్సిన అవసరం ఉందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వేసవి నేపథ్యంలో బొగ్గు నిల్వలు పేరుకుపోకుండా రవాణా వేగాన్ని పెంచినట్లు వివరించారు.

**పాల్గొన్న ప్రముఖులు:**

ఈ సమావేశంలో సింగరేణి డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె. వేంకటేశ్వర్లు, తిరుమలరావు, ఈడీ బి. వెంకన్న, జీఎం టి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. వినియోగదారులకు నాణ్యమైన బొగ్గు అందించడమే లక్ష్యంగా సింగరేణి ముందుకు సాగుతోందని అధికారులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ఎన్డీఏతోనే అభివృద్ధి సాధ్యం: చంద్రబాబు



**బలగం టీవి, చెన్నై**

అభివృద్ధి, సంక్షేమం, ఉద్యోగాల కల్పన ఎన్డీఏ కూటమితోనే సాధ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తమిళనాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం చెన్నైలో కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఈ సందర్భంగా డీఎంకే, కాంగ్రెస్ పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లుల విషయంలో ఈ పార్టీలు దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేశాయని ఆరోపించారు. జనాభాతో సంబంధం లేకుండా సీట్లను 50 శాతం పెంచే కేంద్ర ప్రతిపాదన దక్షిణాదికి అనుకూలమని, అయినప్పటికీ రాజకీయ కారణాలతో ఈ బిల్లులను అడ్డుకున్నారని విమర్శించారు. రాహుల్ గాంధీ, స్టాలిన్ చర్యలపై ప్రశ్నిస్తూ, దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తాను గతంలో కూడా డీలిమిటేషన్ ప్రతిపాదనను అడ్డుకున్నానని గుర్తుచేశారు.

తమిళనాడులో అభివృద్ధి ఆగిపోయిందని, శాంతిభద్రతలు క్షీణించాయని చంద్రబాబు ఆరోపించారు. చెన్నై నగరం ఒకప్పుడు దక్షిణ భారతదేశానికి కేంద్రంగా ఉండగా, ప్రస్తుతం హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాలతో పోటీ పడలేకపోతోందని పేర్కొన్నారు. కేంద్ర నిధులతోనే రాష్ట్రంలో కొన్ని అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. కేంద్ర సహకారంతో ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు భారీగా పెరిగాయని, గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి కంపెనీలు పెట్టుబడులు పెట్టాయని చెప్పారు. తమిళనాడులో కూడా ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడితే వేగవంతమైన అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. భాషాపరమైన రాజకీయాలను ప్రోత్సహించడం సరికాదని, మాతృభాషకు గౌరవం ఇస్తూనే ఇతర భాషలను ద్వేషించకూడదని సూచించారు. నదుల అనుసంధానం ద్వారా తమిళనాడు నీటి సమస్యలు పరిష్కారమవుతాయని, ఇది ఎన్డీఏతోనే సాధ్యమని తెలిపారు. తిరువళ్లువార్, అబ్దుల్ కలాం వంటి మహనీయుల పుట్టిన గడ్డపై ప్రజలు పురోగామి ఆలోచనలతో ఎన్డీఏకు మద్దతు ఇవ్వాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

తమిళనాడులో అభివృద్ధి వేగంగా జరగాలంటే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అవసరమని తెలుగుదేశం పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సింగిల్ ఇంజిన్ సర్కార్ రాజకీయ అజెండాలతో ముందుకు సాగితే రాష్ట్రం స్థబ్దతకు గురవుతుందని పేర్కొన్నారు. ఏప్రిల్ 23న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తమిళనాడు ప్రజలకు భవిష్యత్తు గురించి గుర్తు చేయడానికే తాను ఇక్కడికి వచ్చానని చెప్పారు. రాష్ట్రానికి అభివృద్ధిని అందించగల శక్తి ఎవరిదో ప్రజలు ఆలోచించాలని సూచించారు. తాను కూడా ద్రావిడుడినేనని పేర్కొన్న చంద్రబాబు, తమిళనాడు ద్రావిడ సంస్కృతికి పుట్టినిల్లు అని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సరైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

కేంద్ర సహకారంతో ఆంధ్రప్రదేశ్ ఎలా అభివృద్ధి పథంలో పయనిస్తోందో చంద్రబాబు వివరించారు. "దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకి వచ్చాయి. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి దిగ్గజ కంపెనీలు పెట్టుబడులు పెడుతున్నాయి. డబ్బులు లేకున్నా, ల్యాండ్ పూలింగ్ వంటి వినూత్న పద్ధతిలో రాజధాని నిర్మిస్తున్నాం. ఇదంతా కేంద్రం సహకారంతోనే సాధ్యమైంది. తమిళనాడులోనూ డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే బుల్లెట్ స్పీడ్‌తో అభివృద్ధి జరుగుతుంది" అని ఆయన భరోసా ఇచ్చారు.

# ఉప్పల్‌లో 'అభిషేక్' సునామీ..

## సన్‌రైజర్స్ హ్యాట్రిక్ విక్టరీ!

- ఢిల్లీపై 47 పరుగుల తేడాతో హైదరాబాద్ ఘనవిజయం
- అభిషేక్ శర్మ (135) వీరవిహారం.. ఐపీఎల్‌లో రెండో సెంచరీ
- నాలుగు వికెట్లతో చెలరేగిన ఇషాన్ మలింగ



బలగం టీవీ, హైదరాబాద్

సొంతగడ్డపై సన్‌రైజర్స్ హైదరాబాద్ అప్రతిహత విజయ పరంపర కొనసాగుతోంది. ఉప్పల్ స్టేడియం వేదికగా శనివారం జరిగిన పోరులో సన్‌రైజర్స్ 47 పరుగుల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌ను చిత్తు చేసింది. ఓపెనర్ అభిషేక్ శర్మ ఆకాశమే హద్దుగా చెలరేగి అజేయ శతకంతో కదం తొక్కగా, బౌలింగ్‌లో ఇషాన్ మలింగ ప్రత్యర్థి వెన్ను విరిచాడు. ఈ విజయంతో హైదరాబాద్ ఖాతాలో ఎనిమిది పాయింట్లు చేరాయి.

**రైజర్ల భారీ స్కోరు.. అభిషేక్ రికార్డు విధ్వంసం:**

టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న హైదరాబాద్‌కు అభిషేక్ శర్మ (135 నాటౌట్; 68 బంతుల్లో 10 ఫోర్లు, 10 సిక్సర్లు) కనీవినీ ఎరుగని ఆరంభాన్ని ఇచ్చాడు. ట్రావిస్ హెడ్ (37) త్వరగానే నిష్క్రమించినా, అభిషేక్ మాత్రం తగ్గేదేలే అన్నట్లు ఢిల్లీ బౌలర్లను ఉతికేస్తూ ఐపీఎల్‌లో రెండో సెంచరీని నమోదు చేశాడు. ఆఖర్లో క్లాసెన్ (37 నాటౌట్) ముకేశ్ కుమార్ వేసిన చివరి ఓవర్లో బౌండరీల వర్షం కురిపించడంతో హైదరాబాద్ 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 242 పరుగుల భారీ స్కోరు సాధించింది.



**మలింగ మ్యాజిక్.. ఢిల్లీ పతనం:**

భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీకి ఆరంభంలోనే షాక్ తగిలింది. మధుషంక బౌలింగ్‌లో నిశాంక (8) పెవిలియన్ చేరాడు. నితీశ్ రానా (57), కేఎల్ రాహుల్ (37) ధాటిగా ఆడి రెండో వికెట్‌కు కీలక భాగస్వామ్యం నెలకొల్పినా.. ఇషాన్ మలింగ (4-32) మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. 11వ ఓవర్లో రానాను, ఆ మరుసటి బంతికే డేవిడ్ మిల్లర్‌ను క్లీన్ బౌల్డ్ చేసి ఢిల్లీని కోలుకోలేని దెబ్బ తీశాడు.

చివర్లో స్టబ్స్ (27) ప్రతిఘటించినా, మలింగ తన వేరియేషన్లతో అతడిని కూడా బోల్తా కొట్టించాడు. స్పిన్నర్ హర్ష్ దూబే (3-12) కీలక వికెట్లు తీసి ఢిల్లీ ఇన్నింగ్స్‌ను 195 పరుగులకే పరిమితం చేశాడు. ఈ అద్భుత విజయంతో ఉప్పల్ స్టేడియం ఆరెంజ్ ఆర్మీ నినాదాలతో హోరెత్తిపోయింది.

**సంక్షిప్త స్కోర్లు:**

సన్‌రైజర్స్ హైదరాబాద్: 242/2 (20 ఓవర్లు) - అభిషేక్ శర్మ 135లి, క్లాసెన్ 37లి.

ఢిల్లీ క్యాపిటల్స్: 195/10 (19.4 ఓవర్లు) - నితీశ్ రానా 57, కేఎల్ రాహుల్ 37; మలింగ 4/32, హర్ష్ దూబే 3/12.



## మాజీ క్రికెటర్, ఎంపీ యూసుఫ్ పఠాన్ మామ అరెస్ట్!

బలగం టీవీ, ముంబై

చిన్నపాటి వివాదం చిలికి చిలికి గాలివానలా మారి, టీమ్ ఇండియా మాజీ క్రికెటర్, ప్రస్తుత ఎంపీ యూసుఫ్ పఠాన్ బంధువులను కటకటాల వెనక్కి నెట్టింది. ముంబైలోని బైకుల్లా ప్రాంతంలో ఒక వ్యక్తి మరియు అతని కుటుంబంపై దాడి చేసిన ఆరోపణలతో యూసుఫ్ పఠాన్ మామ, ఆయన కుమారుడు సహా మరో బంధువును ముంబై పోలీసులు అరెస్ట్ చేశారు.

**అసలేం జరిగింది?:**

పోలీసుల కథనం ప్రకారం.. రెండు రోజుల క్రితం కురిసిన వర్షాల వల్ల రోడ్లపై నీరు నిలిచింది. ఆ దారిలో వెళ్తున్న ఒక కారు, గుంతలోని నీటిని రోడ్డు పక్కన ఉన్న వ్యక్తిపై చిమ్మింది. ఈ చిన్న కారణంతో ఆగ్రహం వ్యక్తం చేసిన నిందితులు, కారులోని వ్యక్తితో గొడవకు దిగారు. అది కాస్తా ముదిరి పరస్పర దాడుల వరకు వెళ్లింది. నిందితులు తీవ్ర ఆవేశంతో సదరు వ్యక్తి కుటుంబంపై బేస్ బాల్ బ్యాట్లు, వెదురు కర్రలతో దాడికి పాల్పడ్డారు.

బాధితుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన బైకుల్లా పోలీసులు విచారణ చేపట్టారు. ఘటనా స్థలంలోని సీసీటీవీ ఫుటేజీని పరిశీలించగా నిందితులు దాడి చేస్తున్న దృశ్యాలు స్పష్టంగా రికార్డయ్యాయి. దాడికి ఉపయోగించిన బేస్ బాల్ బ్యాట్లు, వెదురు కర్రలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై భారతీయ న్యాయ సంహిత కింద సెక్షన్ 118(2), 115(2), 324, 352 సహా పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ప్రస్తుతం ముగ్గురిని అరెస్ట్ చేయగా, మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రస్తుతం ఎన్నికల తరుణంలో, సిట్టింగ్ ఎంపీ అయిన యూసుఫ్ పఠాన్ బంధువులు ఇలాంటి కేసులో అరెస్ట్ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రత్యర్థి పార్టీలు ఈ ఘటనను రాజకీయంగా వాడుకునే అవకాశం కనిపిస్తోంది. నగరాల్లో చిన్న చిన్న కారణాలకే విచక్షణ కోల్పోయి దాడులకు దిగడంపై సామాజిక వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం పోలీసులు గాలింపు ముమ్మరం చేశారు.



## టీ20 వరల్డ్‌కప్‌లో ఫిక్సింగ్ మబ్బులు

- కెనడా జట్టుపై సంచలన ఆరోపణలు
- గ్యాంగ్‌స్టర్ లింకులపై ఐసీసీ దర్యాప్తు

బలగం టీవీ, హైదరాబాద్

టీ20 ప్రపంచకప్ 2026 ముగిసి రెండు నెలలు గడిచినప్పటికీ, టోర్నీపై ఇప్పుడు ఫిక్సింగ్ ఆరోపణలు సంచలనం సృష్టిస్తున్నాయి. కెనడా జట్టును కేంద్రంగా చేసుకుని వెలుగులోకి వచ్చిన ఈ వివాదంపై ఐసీసీ అవినీతి నిరోధక విభాగం దర్యాప్తు ప్రారంభించింది. ఈ కేసులో గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ పాత్ర ఉందన్న ఆరోపణలు క్రీడా ప్రపంచాన్ని షాక్‌కు గురిచేస్తున్నాయి. టోర్నీకి మూడు వారాల ముందు కెనడా జట్టు కెప్టెన్సీలో జరిగిన ఆకస్మిక మార్పు కూడా అనుమానాలకు తావిస్తోంది. దిల్‌ప్రీత్ బజ్వాను కెప్టెన్‌గా నియమించడంపై ఐసీసీ విచారణ జరుపుతోంది.

కెనడా మీడియా కథనాల ప్రకారం, 2025లో బ్రిటీష్ కొలంబియాలో జరిగిన ఒక ఘటనలో ఇద్దరు వ్యక్తులు జట్టు ఆటగాడిని గన్‌తో బెదిరించి, బజ్వాను కెప్టెన్‌గా చేయాలని ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం. కుటుంబ సభ్యులను హతమార్చుతామని హెచ్చరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అలాగే న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో బజ్వా వేసిన ఐదో ఓవర్ కూడా అనుమానాస్పదంగా మారింది. ఆ ఓవర్‌లో నోబాల్, వైడ్‌లతో పాటు అధిక పరుగులు ఇవ్వడం మ్యాచ్ దిశను మార్చిందని విచారణలో తేలుస్తున్నారు. ఇక ఈ వ్యవహారంలో క్రికెట్ కెనడా బోర్డు సభ్యుల ప్రమేయం ఉన్నట్లు కూడా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బోర్డు అధ్యక్షుడు అరవిందర్ ఖోసా ఈ ఆరోపణలను ఖండించగా, మాజీ కోచ్ ఖుర్రం చోహాన్ కూడా గతంలో ఫిక్సింగ్ ఒత్తిళ్లు ఎదుర్కొన్నట్లు వెల్లడించడం వివాదాన్ని మరింత ముదిర్చింది. మొత్తంగా కెనడా క్రికెట్ చుట్టూ ఏర్పడిన ఈ ఫిక్సింగ్ వివాదం అంతర్జాతీయ క్రికెట్‌లో కలకలం రేపుతోంది. గ్యాంగ్‌స్టర్ లింకులు నిజమైతే, ఇది అంతర్జాతీయ స్థాయి నేర జాలంతో ముడిపడిన కేసుగా మారే అవకాశముందని నిపుణులు భావిస్తున్నారు.

## సీఎస్కేకు భారీ షాక్..

- ఐపీఎల్ నుంచి ఆయుశ్ మాత్రే అవుట్!
- గాయంతో యువ సెన్సేషన్ దూరం..
- 6-12 వారాల పాటు విశ్రాంతి అవసరమన్న వైద్యులు
- ఏప్రిల్ 23న ముంబై ఇండియన్స్‌తో కీలక పోరు



బలగం టీవీ, హైదరాబాద్

ఐపీఎల్ 19వ సీజన్‌లో మాజీ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ (జూఖ) కష్టాలు రెట్టింపయ్యాయి. ఇప్పటికే స్టార్ ప్లేయర్ ఎంఎస్ ధోనీ అందుబాటులో లేకపోవడం, పేసర్ ఖలీల్ అహ్మద్ గాయంతో తప్పుకోవడంతో ఇబ్బందుల్లో ఉన్న జట్టుకు, ఇప్పుడు ఇన్-ఫామ్ బ్యాటర్ ఆయుశ్ మాత్రే దూరం కావడం పెద్ద ఎదురుదెబ్బ. ఎడమ కాలి కండరాల గాయం తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఈ 18 ఏళ్ల కుర్రాడు టోర్నీ నుంచి తప్పుకున్నట్లు మంగళవారం సీఎస్కే యాజమాన్యం వెల్లడించింది.

ఏప్రిల్ 18న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో మాత్రే గాయపడ్డాడు. లక్ష్య ఛేదనలో భాగంగా ప్రఫుల్ హింగే ఓవర్లో ఐదు ఫోర్లతో విరుచుకుపడిన మాత్రే.. రెండో పరుగు తీసే క్రమంలో ఒక్కసారిగా కండరాలు పట్టేయడంతో కుప్పకూలిపోయాడు. మైదానాన్ని వీడే సమయంలోనూ అతడు నడవడానికి తీవ్రంగా ఇబ్బంది పడ్డాడు. వైద్య పరీక్షల అనంతరం అతడి కండరం చిట్లినట్లు తేలింది. కోలుకోవడానికి కనీసం మూడు నెలల సమయం పడుతుందని డాక్టర్లు స్పష్టం చేశారు.

అండర్-19 వరల్డ్ కప్ హీరోగా ఈ సీజన్‌లోకి అడుగుపెట్టిన ఆయుశ్ మాత్రే.. ఆడిన 6 మ్యాచ్‌ల్లో 177.87 స్ట్రయిక్ రేటుతో 201 పరుగులు సాధించాడు. పవర్ ప్లేలో జట్టుకు మెరుపు ఆరంభాలను ఇస్తున్న అతడు దూరం కావడం బ్యాటింగ్ కోచ్ మైక్ హస్సీని కలవరపెడుతోంది. "మాత్రే సేవలు కోల్పోవడం నిజంగా మాకు దురదృష్టకరం. అతడు అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఇప్పుడు అతడి స్థానంలో మూడో స్థానంలో ఎవరిని ఆడించాలనే దానిపై కసరత్తు చేస్తున్నాం" అని హస్సీ పేర్కొన్నారు.

ప్రస్తుతం పాయింట్ల పట్టికలో వెనుకబడి ఉన్న చెన్నై, ఏప్రిల్ 23న ముంబై ఇండియన్స్‌తో తలపడనుంది. ఈ కీలక పోరులో మాత్రే స్థానంలో ఉర్విల్ పటేల్ బరిలోకి దిగే అవకాశాలు ఉన్నాయి. ప్లే ఆఫ్స్ ఆశలు సజీవంగా ఉండాలంటే ఈ మ్యాచ్‌లో చెన్నై ఖచ్చితంగా గెలవాల్సిన పరిస్థితి నెలకొంది.

## యాపిల్ సీఈవోగా టిమ్ కుక్ రిటైర్మెంట్!

- కొత్త బాస్ జాన్ టెర్నస్.. సెప్టెంబర్ 1 నుంచి బాధ్యతలు
- 15 ఏళ్ల తర్వాత బాధ్యతల నుంచి తప్పుకోనున్న కుక్
- బోర్డు ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా కొత్త రోల్
- 25 ఏళ్లుగా యాపిల్‌లో కొనసాగుతున్న హార్డ్‌వేర్ దిగ్గజం టెర్నస్



బలగం టీవీ, హైదరాబాద్

ప్రపంచ టెక్ దిగ్గజం 'యాపిల్' (ూజాజూశ్రీవ) ఒక శకానికి ముగింపు పలుకుతూ భారీ మార్పును ప్రకటించింది. గత 15 ఏళ్లుగా కంపెనీని అగ్రపథాన నడిపిస్తున్న చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (జజుఱ) టిమ్ కుక్ తన పదవి నుంచి తప్పుకోనున్నారు. ఆయన స్థానంలో యాపిల్ కొత్త సీఈవోగా జాన్ టెర్నస్ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు యాపిల్ బోర్డు డైరెక్టర్లు ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు.

**సెప్టెంబర్ 1 నుంచి అమలు:**

ప్రస్తుత ప్రణాళిక ప్రకారం, సెప్టెంబర్ 1, 2026 నుంచి జాన్ టెర్నస్ సీఈవోగా పగ్గాలు చేపట్టనున్నారు. అప్పటి వరకు టిమ్ కుక్ సీఈవోగా కొనసాగుతూ టెర్నస్‌కు బాధ్యతల అప్పగింతలో సహకరిస్తారు. పదవి నుంచి దిగిపోయిన తర్వాత కుక్ సంస్థ బోర్డులో 'ఎగ్జిక్యూటివ్ చైర్మన్'గా సేవలందిస్తారు. అలాగే ప్రపంచవ్యాప్తంగా ఉన్న కంపెనీ పాలసీ మేకర్లతో చర్చలు జరపడం వంటి కీలక బాధ్యతలను ఆయన నిర్వహించనున్నారు.



**ఎవరీ జాన్ టెర్నస్?**

ప్రస్తుతం యాపిల్ సంస్థలో హార్డ్‌వేర్ ఇంజినీరింగ్ విభాగానికి సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా పని చేస్తున్న జాన్ టెర్నస్, గత 25 ఏళ్లుగా కంపెనీలోనే ఉన్నారు. ఐఫోన్, ఐప్యాడ్ వంటి ఐకానిక్ ఉత్పత్తుల అభివృద్ధిలో ఈయనది కీలక పాత్ర. టిమ్ కుక్ సైతం టెర్నస్‌పై ప్రశంసలు కురిపిస్తూ.. "ఇంజినీర్ మనసు, ఆవిష్కర్త ఆత్మ కలిగిన వ్యక్తి టెర్నస్" అని అభివర్ణించారు.

**టిమ్ కుక్ సువర్ణ యుగం:**

2011లో స్టీవ్ జాబ్స్ తర్వాత బాధ్యతలు చేపట్టిన టిమ్ కుక్, యాపిల్ సంస్థను 4 ట్రిలియన్ డాలర్ల కంపెనీగా మార్చారు.

కీలక ఉత్పత్తులు: యాపిల్ వాచ్, ఎయిర్‌పాడ్స్, యాపిల్ విజన్ ప్రో వంటి వినూత్న కేటగిరీలను ఆయన ప్రవేశపెట్టారు.

సర్వీసెస్: యాపిల్ మ్యూజిక్, యాపిల్ టీవీం, ఐక్లౌడ్ వంటి సేవలను విస్తరించడంలో ఆయన విజయం సాధించారు.

యాపిల్ ఉత్పత్తులను కేవలం గ్యాడ్జెట్లుగా కాకుండా ఒక జీవనశైలిగా మార్చిన క్రెడిట్ టిమ్ కుక్‌కే దక్కుతుంది. ఇప్పుడు కంపెనీ పగ్గాలను టెర్నస్‌కు అప్పగించి సరికొత్త ఇన్నింగ్స్ ప్రారంభించనున్నారు.



## ముంబై జట్టులోకి విల్ జాక్స్

**సీఎస్కే మ్యాచ్‌కు ముందు ముంబైకు గుడ్‌న్యూస్.. ఆల్‌రౌండర్ రాకతో ముంబై పటిష్టం**

బలగం టీవీ, హైదరాబాద్

ఐపీఎల్-19లో రెండో విజయంతో ఊపందుకున్న ముంబై ఇండియన్స్‌కు కీలక బలం చేరింది. చెన్నై సూపర్ కింగ్స్‌తో మ్యాచ్‌కు ముందు ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ విల్ జాక్స్ జట్టులో చేరాడు. టోర్నీ ఆరంభం నుంచి జట్టుతో కలవని జాక్స్ మంగళవారం భారత్‌కు చేరుకుని, వెంటనే సహచరులతో కలిసి ప్రాక్టీస్ ప్రారంభించాడు. ఇప్పటివరకు ప్లే ఆఫ్స్ రేసులో వెనుకబడిన ముంబై, జాక్స్ రాకతో మరింత పటిష్టంగా మారనుంది. బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లోనూ ప్రభావం చూపగల ఈ ఆల్‌రౌండర్ మిడిలార్డర్ సమస్యలను తీర్చగలడని జట్టు భావిస్తోంది.

ఇటీవల జరిగిన టీ20 ప్రపంచకప్‌లో 8 మ్యాచ్‌ల్లో 9 వికెట్లు తీసి మెరిసిన జాక్స్, నాలుగు సార్లు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నాడు. అతని రాకతో ముంబై స్పిన్ దళం మరింత బలపడనుంది. ఇక గత మ్యాచ్‌లో తిలక్ వర్మ అద్భుత శతకంతో గుజరాత్‌ను ఓడించిన ముంబై, బుధవారం వాంఖడే స్టేడియంలో సీఎస్కేతో తలపడనుంది. జాక్స్ ఎంట్రీతో ఈ మ్యాచ్‌పై ఆసక్తి మరింత పెరిగింది.



## రోహిత్ రికార్డ్ బద్దలు కొట్టిన అభిషేక్

- కోహ్లీ సరసన అభిషేక్!
- ఉప్పల్‌లో శర్మ వీరవిహారం.. 68 బంతుల్లోనే 135లి
- టీ20ల్లో 9వ శతకం..
- ఒకే ఇన్నింగ్స్‌లో 10 సిక్సర్లు.. గేల్ తర్వాత అభిషేక్ రికార్డులిలి

బలగం టీవీ, హైదరాబాద్

ఐపీఎల్ 2026లో సన్‌రైజర్స్ హైదరాబాద్ యంగ్ సెన్సేషన్ అభిషేక్ శర్మ తన ఫామ్‌ను విశ్వరూపంగా మార్చేశాడు. మంగళవారం ఉప్పల్ వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ పంజాబ్ గబ్బర్ విధ్వంసకర శతకంతో చెలరేగాడు. కేవలం 47 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసుకున్న అభిషేక్.. మొత్తం 68 బంతుల్లో 135 పరుగులు (10 ఫోర్లు, 10 సిక్సర్లు) చేసి అజేయంగా నిలిచాడు. అతడి ఊచకోతతో హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 242 పరుగుల భారీ స్కోరు సాధించింది.

**కింగ్ కోహ్లీ రికార్డు సమం.. రోహిత్ వెనక్కి!**

ఈ శతకంతో అభిషేక్ శర్మ టీ20 క్రికెట్‌లో ఒక అరుదైన మైలురాయిని చేరుకున్నాడు. భారత్ తరఫున టీ20 ఫార్మాట్‌లో అత్యధిక సెంచరీలు బాదిన ఆటగాడిగా విరాట్ కోహ్లీ (9 శతకాలు) రికార్డును అభిషేక్ సమం చేశాడు. విరాట్ కోహ్లీ 420 మ్యాచ్‌ల్లో 9 సెంచరీలు చేస్తే.. అభిషేక్ కేవలం 188 మ్యాచ్‌ల్లోనే ఈ ఘనత సాధించడం విశేషం. తద్వారా 8 సెంచరీలతో ఉన్న టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మను అభిషేక్ అధిగమించాడు. ఓవరాల్‌గా ప్రపంచ క్రికెట్‌లో క్రిస్ గేల్ (22), బాబర్ ఆజామ్ (12), డేవిడ్ వార్నర్ (10) తర్వాత నాలుగో స్థానంలో (కోహ్లీ, డికాక్‌లతో కలిసి) నిలిచాడు.

**సిక్సర్ల సునామీ.. గేల్ తర్వాత ఇతనే!**

ఐపీఎల్ చరిత్రలో ఒకే ఇన్నింగ్స్‌లో 10 కంటే ఎక్కువ సిక్సర్లు బాదిన రికార్డులోనూ అభిషేక్ రెండో స్థానానికి చేరాడు. యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ 18 సార్లు ఈ ఫీట్ సాధించగా.. అభిషేక్ శర్మ 5వ సారి 10ం సిక్సర్లు బాది ఎవిన్ లూయిస్, శ్రేయస్ అయ్యర్‌లను వెనక్కి నెట్టాడు.



## ఐసీసీ ర్యాంకింగ్స్‌లో భారత మహిళల జోరు!

- నాలుగో స్థానంలోనే కొనసాగుతున్న స్మృతి మంధాన
- ఆరో స్థానానికి ఎగబాకిన షెఫాలీ వర్మ
- 11వ స్థానానికి చేరిన కెప్టెన్ హర్మన్
- బౌలింగ్ విభాగంలో ఐదో స్థానంలో దీప్తి శర్మ

బలగం టీవీ, హైదరాబాద్

ఐసీసీ తాజాగా విడుదల చేసిన మహిళల టీ20 ర్యాంకింగ్స్‌లో టీమిండియా ప్లేయర్లు సత్తా చాటుతున్నారు. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న సిరీస్‌లో అద్భుత ప్రదర్శన కనబరుస్తున్న యువ ఓపెనర్ షెఫాలీ వర్మ రెండు స్థానాలు మెరుగుపరుచుకుని 731 పాయింట్లతో ఆరో స్థానానికి చేరుకుంది. మరోవైపు, స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన 762 పాయింట్లతో నాలుగో స్థానంలో తన పట్టు నిలుపుకుంది.

దక్షిణాఫ్రికాపై తొలి మ్యాచ్‌లో 47 పరుగులతో అజేయంగా నిలిచిన టీమిండియా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 11వ స్థానానికి చేరుకుంది. టాప్-10లోకి అడుగుపెట్టడానికి ఆమె కేవలం ఒక మెట్టు దూరంలో ఉంది. కాగా, జెమీమా రోడ్రిగ్స్ 14వ స్థానానికి పడిపోయింది. ఆస్ట్రేలియా ప్లేయర్ జార్జియా వాల్ 815 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

బౌలింగ్‌లో పాకిస్థాన్ ప్లేయర్ సాదియా ఇక్బాల్ అగ్రస్థానంలో ఉండగా, భారత స్టార్ దీప్తి శర్మ ఐదో స్థానానికి పడిపోయింది. రేణుకా సింగ్ 9వ స్థానంలో, అరుంధతీ రెడ్డి 12వ స్థానంలో కొనసాగుతున్నారు. ఆల్‌రౌండర్ల జాబితాలో అమేలియా కెర్ తన నంబర్ వన్ స్థానాన్ని కాపాడుకుంది.





# జూన్ 11న డ్రాగన్ మూవీ విడుదల




ఎన్టీఆర్ కథానాయకుడిగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందుతోన్న పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రానున్న డ్రాగన్ చిత్రం కొత్త విడుదల తేదీని నిర్మాణ సంస్థ తాజాగా ప్రకటించింది. ఈ సినిమాను వచ్చే ఏడాది జూన్ 11న విడుదల చేయనున్నట్లు తెలిపింది. తుపాను తన లక్ష్యాన్ని కనుగొంది. 2027 జూన్ 11న థియేటర్‌లలో తుపాను రావడం ఖాయం అంటూ కొత్త విడుదల తేదీతో పాటు ఓ అప్‌డేట్‌ను పంచుకుంది. మే 20న ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా గ్లింప్స్ విడుదల చేయనున్నట్లు తెలిపింది. మొదట ఈ సినిమాను ఈ ఏడాది సంక్రాంతికి విడుదల చేయాలని మేకర్స్ భావించారు. భారీస్థాయిలో ఈ ప్రాజెక్ట్ తెరకెక్కుతుండడంతో దీన్ని ఈయేడాది జూన్ 25కు వాయిదా వేశారు. అయితే ఇంకా షూటింగ్ పూర్తికాకపోవడం.. పోస్ట్ ప్రొడక్షన్ పనులు మిగిలిఉండడంతో ఇప్పుడు వచ్చే ఏడాదికి వాయిదా వేశారు. ప్రశాంత్ నీల్ మేకింగ్ విషయంలో ఎక్కడా రాజీపడకుండా దీన్ని రూపొందిస్తున్నారు.సినిమాఆలస్యమైనా.. అభిమానులు కోరుకునేలా ఉండేలా చూస్తున్నారు. ఈ చిత్రంలో ఎన్టీఆర్‌కు జోడీగా రుక్మిణీ వసంత్ నటిస్తున్నారు. 'డ్రాగన్' అనే పేరు ప్రచారంలోఉంది.మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తోన్న ఈ సినిమా కోసం ఎన్టీఆర్ తన లుక్ మార్చుకున్నారు. బరువు తగ్గి నాజూగ్గా కనిపిస్తున్నారు. ఇటీవల తన జిమ్ ఫొటోవిడుదలచేయగాఅదివైరల్‌అయింది. దీంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

# 'సూర్య బి పాజిటివ్' చిత్ర టీజర్ విడుదల





కాళీ క్రాఫ్ట్స్ మరియు నిర్మలం డ్రామాస్ బ్యానర్లపై సుబ్బా మాధవరపు దర్శకత్వంలో రూపొందిన 'సూర్య బి పాజిటివ్' చిత్ర టీజర్ విడుదల వేడుక హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ దర్శకులు కౌశిక్ పెగల్లపాటి (కిష్కింధపురి ఫేమ్), మురళీకాంత్ దేవసోత్ (దండోరా ఫేమ్) ముఖ్య అతిథులుగా హాజరై చిత్ర టీజర్‌ను ఆవిష్కరించారు. చరణ్ పీసర్ల హీరోగా నటిస్తూ డైలాగ్స్ రాయడంలోనూ పాలుపంచుకున్న ఈ చిత్రంలో యానీ డయానా, దివ్య విశ్వకర్మ హీరోయిన్లుగా నటిస్తున్నారు. టీజర్ ఆవిష్కరణ అనంతరం ముఖ్య అతిథిగా వచ్చిన మురళీకాంత్ దేవసోత్ మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో ఒక సినిమాను నిర్మించడం ఎంత కష్టమో తనకు తెలుసని, అమెరికాలో ఉద్యోగం చేస్తూనే సుబ్బా మాధవరపు ఇక్కడికి వచ్చి పట్టుదలతో ఈ సినిమాను పూర్తి చేయడం అభినందనీయమని కొనియాడారు. టీజర్‌లోని విజువల్స్, నటీనటుల ప్రతిభ సినిమాపై ఆసక్తిని కలిగిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. మరో అతిథి కౌశిక్ పెగల్లపాటి మాట్లాడుతూ, చరణ్ తనకు కాలేజీ జూనియర్ అని, హీరోగా గుర్తింపు తెచ్చుకోవాలనే తపన అతనిలో బలంగా ఉందని అన్నారు. టీజర్ ఎడిటింగ్ స్టైల్ చాలా ప్రత్యేకంగా ఉందని, ఒక సామాన్యుడి కథను వెండితెరపై ఆవిష్కరిస్తున్న తీరు ప్రేక్షకులను మెప్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హీరో చరణ్ పీసర్ల తన ప్రసంగంలో ఉద్వేగానికి లోనయ్యారు. గతంలో మూడు సినిమాలు చేసినా అవి విడుదల కాలేదని, ఈ నాలుగవ ప్రయత్నం ద్వారా నటుడిగా ప్రేక్షకుల నుంచి అర్హతను ఆశిస్తున్నానని తెలిపారు. నటి సుజాత దీక్షిత్ మాట్లాడుతూ, తన నిజస్వరూపానికి భిన్నంగా ఈ చిత్రంలో నిశ్శబ్దంగా ఉంటూ కళ్ళతో పలికించే పాత్రను దర్శకుడు తనతో చేయించారని తెలిపారు. హీరోయిన్లు యానీ డయానా, దివ్య విశ్వకర్మ తమకు తెలుగు రాకపోయినా చిత్ర బృందం ఎంతో సహకరించిందని, ఇదొక మంచి అనుభూతిని ఇచ్చిందన్నారు. బలగం సత్య, లిరిసిస్ట్ రాంబాబు గోసాల కూడా చిత్ర విజయానికి తమ ఆకాంక్షలనుతెలియజేశారు.త్వరలోనే ఈ చిత్రం థియేటర్లలో ప్రేక్షకులను పలకరించనుంది.

# జైలర్-2 షూటింగ్ పార్ట్ పూర్తి



కేక్ కట్‌చేసి సెలబ్రేషన్ చేసుకున్న యూనిట్ సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తున్న 'జైలర్ 2' సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రముఖ దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్ గురించి తాజాగా కీలక అప్‌డేట్ వెలువడింది. చిత్ర బృందం అధికారికంగా షూటింగ్ పూర్తయిందని ప్రకటించడంతో, అభిమానుల్లో ఉత్సాహం మరింత పెరిగింది. షూటింగ్ పూర్తయిన సందర్భంగా చిత్ర యూనిట్ రజనీతో కలిసి కేక్ కట్ చేసి సెలబ్రేషన్స్ జరుపుకుంది. ఈ సందర్భంగా బయటకు వచ్చిన ఫోటోలు, వీడియోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ప్రస్తుతం సినిమా పోస్ట్ ప్రొడక్షన్ దశలోకి ప్రవేశించింది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా పూర్తి చేస్తే, సినిమా అనుకున్న సమయానికి ముందే విడుదలయ్యే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. అయితే ఇప్పటివరకు చిత్ర బృందం అధికారిక విడుదల తేదీని ప్రకటించలేదు. దీంతో అభిమానులు రిలీజ్ డేట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాలో శివ రాజ్‌కుమార్, ఎస్.జే. సూర్య, మోహన్‌లాల్, రమ్య కృష్ణన్, మిర్నా మీనన్, యోగి బాబు వంటి పలువురు ప్రముఖులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. భారీ తారాగణంతో తెరకెక్కుతున్న ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకులను అలరించనుంది. ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుండగా, సంగీతాన్ని అనిరుధ్ రవిచందర్ అందిస్తున్నారు. ఇప్పటికే ఆయన సంగీతం సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని అభిమానులు భావిస్తున్నారు. అయితే 'జైలర్ 2' షూటింగ్ పూర్తవడంతో, ఇప్పుడు అందరి దృష్టి పోస్ట్ ప్రొడక్షన్ పనులు మరియు రిలీజ్ డేట్‌పై ఉంది. రజనీకాంత్ స్టైల్, నెల్సన్ మార్క్ ఎంటర్‌టైన్‌మెంట్ కలయికలో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయం సాధిస్తుందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.





# ప్యారడైజ్ కోసం రెండేళ్ల సమయం కేటాయింపు



## నటి కాయదు లోహర్ సంచలన నిర్ణయం

తెలుగు సినీ పరిశ్రమలో ఒకే సినిమాకు ఏళ్ల తరబడి సమయం కేటాయించడం అరుదైన విషయం. గతంలో బాహుబలి వంటి భారీ ప్రాజెక్ట్ కోసం అనుష్క శెట్టి తన కెరీర్‌లో ఐదు సంవత్సరాలను కేటాయించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అదే తరహాలో యువ నటి కాయదు లోహర్ కూడా సాహసోపేత నిర్ణయం తీసుకున్నట్లు కనిపిస్తోంది. నేచురల్ స్టార్ నాని హీరోగా తెరకెక్కుతున్న 'ప్యారడైజ్' సినిమా కోసం కాయదు లోహర్ దాదాపు రెండేళ్లుగా మరే ఇతర ప్రాజెక్ట్‌కి కమిట్ కాకుండా పూర్తిగా ఈ ఒక్క సినిమాపైనే దృష్టి పెట్టింది. ఎదుగుతున్న హీరోయిన్ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం పెద్ద రిస్క్‌గా సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఇటీవల కాయదు లోహర్ నటించిన కొన్ని సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాలను ఇవ్వలేదు. అలాంటి సమయంలో కొత్త అవకాశాలను పక్కన పెట్టి ఒక్క ప్రాజెక్ట్‌పైనే ఆధారపడటం ఆమె కెరీర్‌కు సవాల్‌గా మారవచ్చని విశ్లేషకులు అంటున్నారు. ఒకవేళ 'ప్యారడైజ్' ఆశించిన స్థాయిలో హిట్ కాకపోతే, దాని ప్రభావం ఆమె భవిష్యత్తుపై పడే అవకాశముంది. అయితే ఈ సినిమాలో కాయదు పాత్ర కేవలం గ్లామర్‌కే పరిమితం కాకుండా, నటనకు మంచి స్కోప్ ఉన్నట్టుగా తెలుస్తోంది. భావోద్వేగపూరిత సన్నివేశాల్లో తన ప్రతిభను చూపించే మంచి ఛాన్స్ ఆమెకు దక్కిందని సమాచారం. ఇదే కారణంగా ఆమె ఈ ప్రాజెక్ట్‌కి అంత సమయం కేటాయించినట్లు తెలుస్తోంది. నాని వంటి ప్రతిభావంతుడితో స్క్రీన్ షేర్ చేసుకోవడం కూడా కాయదు కెరీర్‌కు ప్లస్ అవుతుందని భావిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమా సక్సెస్ అయితే, కాయదు లోహర్‌కు పెద్ద బ్రేక్ వచ్చే అవకాశం ఉంది. మరోవైపు పరిశ్రమలో వరుస సినిమాలు చేయడం కూడా నటీమణుల కెరీర్‌కు ముఖ్యమే. ఒకే ప్రాజెక్ట్‌పై ఎక్కువ కాలం ఆధారపడితే ఇతర అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉంటుంది. గతంలో 'సైజ్ జీరో' కోసం అనుష్క తీసుకున్న రిస్క్ తర్వాత ఆమె కొంతకాలం గ్యాప్ తీసుకోవాల్సి వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కాయదు లోహర్ తీసుకున్న ఈ నిర్ణయం సక్సెస్ అవుతుందా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. 'ప్యారడైజ్' విడుదల తర్వాత ఆమె టాలీవుడ్‌లో టాప్ లీగ్‌లో చేరుతుందా అనే ప్రశ్నకు సమాధానం దొరకనుంది.




# శివాజీ చరిత్ర ఆధారంగా రాజా శివాజీ

మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ వీరగాథను వెండితెరపై ఆవిష్కరిస్తూ రితేష్ దేశ్‌ముఖ్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న 'రాజా శివాజీ' చిత్రం ప్రస్తుతం దేశవ్యాప్తంగా సినీ ప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది. పాన్ ఇండియా స్థాయిలో భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చారిత్రక చిత్రానికి రితేష్ దేశ్‌ముఖ్ స్వయంగా దర్శకత్వం వహిస్తుండగా, ఆయన భార్య జెనీలియా దేశ్‌ముఖ్ తన సొంత నిర్మాణ సంస్థ ముంబై ఫిల్మ్ కంపెనీ మరియు జియో స్టూడియోస్ భాగస్వామ్యంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా మే 1న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ ట్రైలర్ చూస్తుంటే భారీ విజువల్స్ మరియు పవర్‌ఫుల్ డైలాగ్స్ సినిమాపై భారీ అంచనాలను పెంచేశాయి. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ ఒక కీలకమైన ప్రతినాయక పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం. శివాజీ మహారాజ్ స్వరాజ్యం కోసం చేసిన పోరాటాన్ని, ఆయన సాహసాలను ఎంతో గ్రాండ్‌గా చూపించబోతున్న ఈ సినిమాను మరాఠీ మరియు హిందీ భాషల్లో ప్రధానంగా రూపొందించారు. ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ చిత్రం మహారాష్ట్ర దినోత్సవం సందర్భంగా మే 1వ తేదీన ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. గతంలో 'వేద్' వంటి భారీ విజయాలను అందుకున్న రితేష్-జెనీలియా కాంబో ఈ చారిత్రక చిత్రంతో మరోసారి బాక్సాఫీస్ వద్ద తమ సత్తా చాటడానికి సిద్ధమవుతున్నారు




# ట్రంప్‌కు ఇరానీ టీ ఆఫర్ చేసిన తరుణ్ భాస్కర్



అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న ఓ నిర్ణయంతో యువకుడి జీవితం ఎన్ని మలుపులు తిరిగింది.. అనే కథాంశంతో రూపొందిన చిత్రం 'గాయపడిన సింహం'. మే 1న థియేటర్‌లలో సందడి చేయనుంది. ఏప్రిల్ 30నే విదేశాల్లో రిలీజ్ కానుంది. ఇరాన్‌లో మాత్రం ఇది విడుదల కావడం లేదని తెలుపుతూ తాజాగా ఫన్నీ ఏఐ వీడియోను టీమ్ పంచుకుంది. ట్రంప్‌నకు టీ ఇచ్చిన తరుణ్ భాస్కర్ ఇది ఇండియన్ టీ కాదు, ఇరాన్ టీ అని చెప్పడం.. అక్కడ ఈ సినిమా విడుదల చేయొద్దని ట్రంప్ ఆదేశించారంటూ సరదాగా ఉందీ వీడియో. కశ్యప్ శ్రీనివాస్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో తరుణ్ భాస్కర్‌కు జోడీగా ఫరియా అబ్దుల్లా నటించారు.